నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

## దళిత వాడలో భోజనం చేసిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్:** నారాయణఖేడ్ ప్రాంతం అంటేనే వెనుకబడిన ప్రాంతం.. కుల వివక్ష ఎక్కువ ఉండే ప్రాంతం.. ఇప్పటికీ దళితులను గుడిలోకి రానివ్వరు.. ఏదైనా ఫంక్షన్ జరుగుతే.. రెండు టేబుల్‌లు పెడతారు. ఇలాంటి ప్రాంతంలో ఒక ఎమ్మెల్యే దళిత వాడకు వచ్చి దళితులు ఇంట్లో భోజనం చేయడం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పెద్ద చర్చనీయాంశమైంది. సన్న బియ్యం పంపిణీ, జై బాబు.. జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాగుల గిద్ద మండలం దామరగిద్దలో సమావేశం సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలకు సన్న బియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో నాగల్ గిద్ద మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలోని ఒక దళిత కుటుంబంలోని సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు సత్యమ్మని అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు, గ్రామ పెద్దలు శివకుమార్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర శ్రీకాంత్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి



**నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్ :** ఎర్ర శ్రీకాంత్ ఆకస్మిక మరణం కార్మిక వర్గ ఉద్యమానికి తీరని లోటు అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి అన్నారు. మధురైలో జరిగిన సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభలకు ఖమ్మం నుంచి ప్రతినిధిగా వెళ్లిన ఎర్ర శ్రీకాంత్ గుండెపోటుతో అకస్మిక మరణం చెందడం బాధాకరమన్నారు. దాంతో సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్మిక, కర్షణ భవనంలో ఎర్ర శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణంలో కార్మికవర్గ పోరాటాలు నిర్మించి విజయాలు సాధించడంలో అగ్రఘనుడన్నారు. గుమస్తా స్థాయి నుంచి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగిన ఒక గొప్ప కార్మిక నాయకుడని కొనియాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, తునికి మహేష్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జాలిగపు శిరీష, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ బాన్, సిఐటియు నాయకులు సమ్మయ్య, సాయిలు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన

- రైతు రుణమాఫీ, భరోసా పూర్తిస్థాయిలో జరగకపోవడం పట్ల నిరసన
- రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత




**నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్**

రైతు రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ తెలం గాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్య ంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. దాంతో బ్యాంకుల్లో పంటరుణాల భారం పెరిగిందన్నారు. దీనికి తోడు రైతు భరోసాను ఇప్పటివరకు పూర్తిగా చెల్లించలేదన్నారు. వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి, భరోసా డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు అదనంగా అప్పులు ఇవ్వాలని హైకోర్టులో వేసిన కేసు తీర్పు ప్రతులను కలెక్టర్‌కు అందజేశారు. సంబంధిత వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసి రైతులకు అధిక రుణాలు ఇప్పించాలని కోరుతూ వినతి పత్రాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయ కులు ఏవి రవీందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజేశం. యాదనరావు సంతోష్ రెడ్డి. మధుసూధనరెడ్డి, మోత్కు పల్లి లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, మోహన్ రెడ్డి, బిక్షపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కిషన్, రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- 14మందికి రూ.7,700 జరిమానా
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



**నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్**

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 14మందికి కోర్టు సోమవారం జరిమానా విధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్‌పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ తనిఖీల్లో 14మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా.. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరు పరిచామన్నారు. దాంతో ఆ 14మందికి రూ.7,700 జరిమాన విధించినట్టు చెప్పారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేద్దామని వచ్చి దొరికిపోయారు

- నిందితుల నుంచి రివాల్వర్, బుల్లెట్లు, పెప్పర్ స్ప్రే స్వాధీనం
- జ్యూడిషియల్ రిమాండ్‌కి తరలింపు



**నవతెలంగాణ-వర్గల్**

అనుమానాస్పద స్థితిలో ఉన్న ముగ్గురు యవకులను పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద రివాల్వర్, బుల్లెట్లు, పెప్పర్ స్ప్రే లభించాయి. నేరాలకు పాల్పడానికి వచ్చిన వారు.. పోలీసులకు దొరికిపోయారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆర్మీ డెంటల్ కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివసించే ముగ్గురు యూవకులు ఎథిజాజ్ (22), హిధాయత్ అలీ (23), మద్దుర లాలూ (24).. బీహార్ రాష్ట్రంలోని ముంగుర్ పట్టణంలో రివాల్వర్ బుల్లెట్లు కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లో ఓ హెూటల్‌లో ఉంటూ ఒంటరి మహిళలపై దాడికి పథకం వేశారు. హైదరాబాద్‌లో సీసీ కెమెరాలు ఉండడంతో వారి ప్లాన్‌ను గ్రామీణ ప్రాంతాలకు మార్చారు. గ్రామీణ ప్రాంతా ల్లో నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. వర్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఈ ముగ్గురు అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా యువకుల బ్యాగ్ లో రివాల్వర్, 38 బుల్లెట్లు, పెప్పర్ స్ప్రే, డమ్మీ ఆధార్ కార్డు, ఒరిజినల్ ఆధార్ కార్డు, డెబిట్ కార్డులు, మొబైల్ ఫోన్స్, లభించాయి. ఆ ముగ్గురు యువకులు జవహర్ నగర్ దగ్గరలోని అడవి ప్రాంతంలో ఒక రౌండ్ రివాల్వర్ కాల్చడం ప్రాక్టీస్ చేశారని.. తరువాత వర్గల్ ప్రాంతానికి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దాంతో వారిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్ చేసి గజ్వేల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

# తూకాల్లో మోసాలు...

## తనిఖీలు పట్టని అధికారులు





- మీటర్ల ట్యాంపరింగ్...తక్కువ సైజు ప్యాకింగ్
- చిన్న, పెద్ద కాంట.. ఏదైనా దోపిడి తంతే
- బడా వ్యాపార సంస్థల ఇష్టారాజ్యం
- ఆహార ధాన్యాలే కాదు నిత్యవరసల్లోనూ మోసాలే
- పెట్రోల్, డీజిల్, గ్యాస్ బంకుల్లోనూ అదే తీరు

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

కాదేదీ మోసాలకు అనర్హం అన్నట్లుగా మారింది. నిత్యవసరాలే కాదు ఆహార ధాన్యాలు, పెట్రోల్, డీజిల్ ఇతర సరుకులేవైనా సరే తూకాల్లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ కాంటాల్లో మీటర్లలో ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్నారు. తక్కువ తూకంతో ప్యాకింగ్ చేస్తున్నారు. చివరికి రైతులు పండించే పత్తి, ధాన్యం కొనుగోళ్లల్లోనూ తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న పరిస్థితి ఉంది. అడిగే నాధుడే లేడన్న భావనతో ఇష్టారాజ్యంగా తూకాల్లో మోసాలకు పాల్పడుతూ దోపిడికి గురి చేస్తున్నారు. తప్పుడు తూకాలు, ప్యాకింగ్‌తో జనాల్ని దోపిడి చేస్తున్న వ్యాపారులపై నిఘా పెట్టి తనిఖీలు చేయాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

నిత్యం ప్రజలు వినియోగించే నిత్యవసరాలైన పప్పులు, ఉప్పు, నూనెలు ఇతరములేవైనా సరే తూకాల్లోనే కొనుగోలు చేయాలి. ఇటీవల ప్యాకింగ్ చేసి సరుకుల్ని విక్రయిస్తున్నారు. వీటిని తూకం వేసే పనేలేదు. వ్యాపారి చెప్పేది కిలోనా, అరకిలోనా ప్యాకెట్ లెక్కనే కొనాలి. ఇక పెట్రోల్, డీజిల్, గ్యాస్ విషయంలోనూ బంక్ ఆపరేటర్లు సెట్టింగ్ చేసిన మీటర్లతో ఎంత పోస్తె అంతే. లీటర్ల చొప్పున కాకుండా రూపాయల చొప్పున పోసేస్తున్నారు. చివరికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడుల తూకాల్లోనూ దోపిడి జరుగుతోంది. ఇటీవల కత్తి కాంటాల్లో మోసాలు చోటు చేసుకున్నాయి. ధాన్యం, పొద్దుతిరుగుడు, శనగలు, మక్కల విషయంలోనూ ఇష్టానుసారంగానే తూకం వేస్తున్నారు.

### బడా వ్యాపార సంస్థల్లో దోపిడీ

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బడా వ్యాపార సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. మున్సిపల్ కేంద్రాల్లోనూ పెద్ద పెద్ద మాల్స్, షోరూం వచ్చాయి. మోర్, నేషనల్ మార్ట్, డీ మార్ట్, రిలయన్స్, విజేత, రత్నదీప్ ఇలా అనేక బడా వ్యాపార సంస్థలు విస్తరించాయి. వీటిల్లో నిత్యవసరాలే కాదు ప్రజలకు కావాల్సిన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచుతున్నారు. అందమైన ప్యాకింగ్, పెద్ద పెద్ద లైటింగ్ ఫోకస్, ఏసీ సదుపాయం పెట్టి వినియోగదారుల్ని ఆకర్షించడమే కాదు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ దోపిడికి పాల్పడుతున్న పరిస్థితి ఉంది. కాలనీల్లో వీధుల్లో ఉండే దుకాణాల్లో కంటే పెద్ద పెద్ద షాపుల్లోకి వెళ్లి అన్ని రకాల వస్తువుల్ని కొనుగోలు చేసే సంస్కృతికి అలవాటు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలు సైతం నెలవారి సరుకుల్ని ఒకే సారి మోర్, డీ మార్ట్, రిలయన్స్‌లకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మిషన్లను ట్యాంపరింగ్ చేసి పెడుతున్నారు. సెట్టింగ్ చేయడం వల్ల ఏ సరుకు తూకంలో కొన్నా కిలోకు వంద గ్రాముల వరకు తక్కువ ఉంటున్న పరిస్థితి ఉంటుంది. కంది, పెసర, శనగ, మినప పప్పుల్ని ప్యాకింగ్ చేసి అమ్ముతారు. చక్కర, వివిధ రకాల నూనెలు, గోదుమ, శనగ, మైద పిండి, పల్లీలు, ధన్యాలు, జొన్నలు, సజ్జలు, ఉలువలు, శనగలు, పెసర్లు ఇలా అనేక వస్తువుల్ని ప్యాకింగ్ చేసి అమ్ముతున్నారు. షాప్ యజమానులు ముందే లేబర్‌ను పెట్టి వివిధ రకాల వస్తువుల్ని కిలో, అరకిలో, ఐదు కిలోల వరకు ప్యాకింగ్ చేయిస్తున్నారు. ప్యాకింగ్ చేసే సమయంలోనూ కొంత తక్కువ తూకం వేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. నెల, రెండు నెలలకు సరిపడ వస్తువుల్ని కొనుగోలు చేస్తున్న వినియోగదారులు పెద్ద పెద్ద షాపుల్లో బిల్ చేయించడం కోసం క్యూ కట్టాల్సి వస్తుంది. ఆ తొందరలో పడి తూకం సరిగ్గా ఉన్నాయా లేవా అనేది కూడా చూసుకోలేని పరిస్థితి ఉంది. చిన్న చిన్న దుకాణాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

### బంకుల్లోనూ మీటర్ ట్యాంపరింగ్

నిత్యం వాహనాలు నడిచేందుకు అత్యవసరమైన పెట్రోల్, డీజీల్, గ్యాస్ విక్రయాల్లోనూ మోసాలు జరుగుతున్నాయి. మూడు జిల్లాల్లోనూ గ్రామాల్లో మొదలు జిల్లా కేంద్రాల వరకు వందల సంఖ్యల్లో బంకులు నడుస్తున్నాయి. ద్విచక్రవాహనదారులు రోజువారి పనుల్లో బిజీగా ఉంటూ పెట్రోల్ అయిపోయే ముందు బంకుల్లోకి వెళ్తుంటారు. బంకుల్లో లీటర్ ధరల పట్టిక ఉండదు. పైగా లీటర్ చొప్పున పోసే పద్దతి పోయింది. వాహనదారులు సైతం వంద, రెండు వందలు, ఐదు వందలంటూ అడగడంతో లీటర్, రెండు లీటర్ల ముచ్చటే లేకుండా పోయింది. రౌండ్ ఫిగర్ చెబుతుండడంతో ఇదే ఆసరా చేసుకుని బంకుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. మీటర్లను ట్యాంపరింగ్ చేసి సెట్టింగ్ చేయడం వల్ల రౌండ్ ఫిగర్ చొప్పున పెట్రోల్, డిజీల్ పోయించుకునే వాళ్లను నిలువు దోపిడి చేస్తున్న పరిస్థితి ఉంది. కొందరు జాగ్రతగా రూ.110, రూ.510 అంటూ పోయించుకోవాల్సి వస్తుంది.

### ఆహార ధాన్యాల తూకంలోనూ

రైతులు పండించే సరుకు విషయంలోనూ తూకాల్లో మోసాలు తప్పట్లేదు. ఇటీవల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్ల జోరుగా సాగాయి. జిల్లాలో లైసెన్స్ ఉన్న లైసెన్స్ వ్యాపారులు సైతం పత్తిని రైతుల నుండి పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. అయితే తూనికలు, కొలతల అధికారులు సీజన్‌కు ముందే కాంటాలను తనిఖీలు చేసి అనుమతివ్వాలి. మధ్య మధ్యలోనూ అకస్మిక తనిఖీలు చేసి మోసాల్ని అరికట్టాలి. అయితే పత్తి సీజన్‌లో తనిఖీలే చేయలేదు. వరి ధాన్యం, పొద్దుతిరుగుడు, జొన్నలు, మక్కల కొనుగోళ్లలోనూ కాంటాల్లో మోసాలు జరుగుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంటాలో సెట్టింగ్ చేయడం వల్ల రైతులు పైన కనిపించే నెంబర్లను మాత్రమే చూసి ఒకే అనుకుంటున్నారు. యాసంగి పంట దిగుబడులు మార్కెట్‌కు వస్తున్నందున తనిఖీలను పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### తనిఖీలు పట్టని అధికారులు

తూనికలు, కొలతల శాఖకు సంబంధించి మూడు జిల్లాల్లోనూ తనిఖీలు చేయడంలో నిర్లక్ష్యముందన్న అభిప్రాయముంది. సిబ్బంది లేకపోవడం వల్ల తిరగలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఎక్కడైనా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేయట్లేదు. పెద్ద పెద్ద షాపుల వైపు కన్నెత్తి చూడరు. అప్పుడప్పుడు చిన్న చిన్న షాపుల్లో మాత్రం దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. నెలవారిగా మాముళ్ల ముడుతున్నందున తనిఖీలు చేయట్లేదన్న అపవాదు ఉంది. బంకులు, దుకాణాల్లో మోసాలు జరిగితే దాడులు చేసి కేసులు పెడుతున్నామని జిల్లా తూనికలు, కొలతల అధికారి అనిల్‌కుమార్ తెలిపారు.

## ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలి

- ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లు సీఐటీయూలో చేరిక



**నవతెలంగాణ-సంగారెడ్డి**

ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లకు రక్షణ కల్పించి, అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి అన్నారు. సోమవారం ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్ల సమావేశం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో నిర్వహించారు. ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఫ్రీ అంబులెన్స్ పేరు మీద వేల రూపాయలు దండకుంటున్న అంబులెన్స్ డ్రైవర్లు పేరుకే ఫ్రీ అంబులెన్స్ అని ఆరోపించారు. దీనివలన ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైవర్లకు రక్షణ చట్టం చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ ఉపాధి మీదనే జీవిస్తున్న డ్రైవర్లకు జిల్లా అధికారులు అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డ్రైవర్లకు వెహికల్ పెట్టుకోవడానికి అడ్డ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్లకు అడ్డ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఫ్రీ అంబులెన్స్ డ్రైవర్లు విచ్చలవిడిగా రోగుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్నారు. అలా చేస్తున్న డ్రైవర్ల పైన చర్య తీసుకోవాలని అన్నారు. లేకపోతే డ్రైవర్ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ డ్రైవర్ల యూనియన్ నాయకులు యూసుఫ్ అలీ రాజు,ఇనాయతు, లడ్డు మల్లేష్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి నిధులను అడిగితే బంధిస్తారా..?



**నవతెలంగాణ-పట్‌పల్లి**

బకాయి నిధులను అడుగుతే బంధించడం ఏంటీ అని గిరిజనులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ కింద సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు విడుదల చేయవలసిన రూ.200 కోట్లను విడుదల చేయకపోవడంతో గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయకు పిలుపుమేరకు వెళ్లేందుకు ప్రయత్నించిన గిరిజనలను ముందస్తు పోలీసులు అరెస్టులు సోమవారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అరెస్టు చేయడం రాజ్యాంగ ఉల్లంఘన అన్నారు. 2018 సంవత్సరం నుంచి 2025 వరకు నిధులను విడుదల చేయకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మంజూరైన జాబితాలో గిరిజనుల పేర్లు ఉండడంతో మరోరకమైన సంక్షేమ పథకాలకు అర్హత లేకుండా పోయిందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు తీసుకోవడం లేదన్నారు. ముందస్తుగానే దరఖాస్తులు చేసుకున్నట్లు చూపుతోందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ తప్పిదముతోనే గిరిజనులు మళ్లీ కొత్త దరఖాస్తులకు అర్హులు కాలేకపోతున్నారని వాపోతున్నారు. బకాయి అడిగిన నిధులను అడుగుతుంటేనే పోలీసుల చేత అరెస్టులు చేయించి స్టేషన్లలో గిరిజనులను బంధించడం ఎంతవరకు సమంజసం అన్నారు. సంక్షేమ పథకాలకు బకాయిపడి ఉన్న 200 కోట్లను వెంటనే విడుదల చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయినవారిలో మేడికుంద తాండ బంజారా బేరి మండల అధ్యక్షుడు సుభాష్ , మంచిర్యాల తండా మాజీ సర్పంచ్ దీప్లనాయక్ ఉన్నారు.

## పర్యాటక కేంద్రాలుగా తిమ్మక్క చెరువు, ఎంక చెరువులు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.10 కోట్ల 78 లక్షలతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన





**నవతెలంగాణ-పటాన్ చెరు**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, మండల పరిధిలోని ముత్తంగి ఎంక చెరువులను హెచ్ఎండీఏ ద్వారా రూ.10.78 కోట్లలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు చెరువుల వద్ద సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు, ముత్తంగి పరిధిలో ప్రజలకు ఆహ్లాద కేంద్రాలుగా ఉండేందుకు చెరువులను సుందరీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు సరిపోని పక్షంలో సీఎస్ఆర్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, హెచ్ఎండీఏ చెరువుల విభాగం డీఈ రామకృష్ణ, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకులారా డంపింగ్ యార్డ్‌ను తొలగించండి



**నవతెలంగాణ-గుమ్మడిదల**

ప్రజా ప్రభుత్వం పాలకులారా మా ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్‌ను తొలగించండి అంటూ సోమవారం నాటికి 62 రోజులుగా నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ అధికారులకు పాలకులకు ఎలాంటి కనికరం వస్తలేదంటూ కంటతడి పెడుతున్న రైతులు మహిళలు. మేము ఏం పాపం చేశాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ఎవ్వరు కూడా కనీసం స్పందించకపోవడంతో మహిళలు రైతులు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని పల్లె వాతావరణంల్లో హైదరాబాదు కంపెనీ తీసుకువచ్చి మా ప్రాంతంలో వేసి మా ప్రాంతాన్ని కలుషితం చేసే హక్కు భరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ వాసులకు మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు, పాలు, పెరుగు లాంటి పౌష్టిక ఆహారం వస్తువులను పంపిస్తుంటే మా రైతులు అనారోగ్యాలకు గురి కావాలని డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేస్తున్నారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే సమాలోచన చేసి ప్రాంతా రైతుల మనోభావాలను పరిగణంలోకి తీసుకొని డంపింగ్ యార్డ్‌ను మా ప్రాంతం నుంచి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలోని భూ సమస్యలు పరిష్కరించాలి



- అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- త్రాగు నీరు, సాగునీరు సమస్యలను పరిష్కరించాలి
- సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



**నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

మెదక్ ఉన్నలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం డిమాండ్ చేశారు. ప్రజలెదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్జమర్రి మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో ప్రజలెర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసేందుకు నెల రోజులుగా సీపీఎం కార్యకర్తలు ప్రజల దగ్గరకు వెళ్లి సర్వే నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో భూ సమస్యలు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ సమస్యలు, ఉపాధి హామీ సమస్యలు, సాగునీరు, త్రాగునీరు, పింఛన్లు, ఇతర స్థానిక సమస్యలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి సమస్యలున్నాయన్నారు. వాటిని ప్రజలు సీపీఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మౌలానా సాగర్ నుండి సింగూర్ ప్రాజెక్టు వరకు నిర్మించే ప్రధాన కాలువ పనులు నిలిచిపోయాయన్నారు. సగం కాలువ తవ్వి వదిలేయడం వల్ల కాలువలను ఆనుకొని ఉన్న గ్రామాలకు రవాణా సౌకర్యం దెబ్బతింటుందన్నారు. రామాయంపేట, నిజాంపేట, నార్సింగి, చేగుంట మండలాల పరిధిలో సగం నిర్మాణంలో ఉన్న కాళేశ్వరం కాలువల పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మనోరాబాద్ శివ్వంపేట, నర్సాపూర్ మండలాల పరిధిలో కాళేశ్వరం కాలువల నిర్మాణం చేపట్టాలన్నారు. టేక్మాల్, పాపన్నపేట, అల్లాదుర్గం మండలాలకు సాగునీరు అందించే గుండువాగుకు సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా నీళ్లు తరలించాలన్నారు. ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులు నిలిచిపోయాయి, వెంటనే వాటిని పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరిపడా త్రాగునీరు సరఫరా చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ పట్టణం, నర్సాపూర్ కేంద్రంగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేద ప్రజలకు కేటాయించక పోవడంతో అర్హులైన పేద ప్రజలు ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. రామాయంపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో 16 కుటుంబాలకు ఇల్లు లేక గుడిసెల్లో 20 సంవత్సరాలుగా బిక్కుబిక్కుమంటూ నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటి స్థలం లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేసి ఇల్లు కట్టివ్వాలన్నారు. చిలిపిచేడ్ మండలం చండూర్ గ్రామంలో నిరుపేదలకు గతంలో ఎన్నో సర్టిఫికెట్‌లు ఇచ్చారు కానీ పొజిషన్ చూపించలేదన్నారు. మెదక్ నుండి వాయపిల్లికోటి ఇయ్యాల జట్టుపల్లి మీదుగా వెల్దుర్తి వరకు డబుల్ రోడ్డు వేయాలని, మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు పనులు స్పీడ్ అప్ చేయాలన్నారు. శివంపేట మండలంలో చండి నుండి గోమారం వరకు, శివంపేట మండల కేంద్రంలోని పిలుట్ల నుండి సిరిక పల్లి వరకు, పెద్ద గొట్టిముక్కుల తండా నుండి సీతారాం తండా వరకు బిటి రోడ్డు నిర్మించాలన్నారు. నర్సాపూర్ మండలంలో కొండాపూర్ నుండి హత్నూర మండలం జార్కంపల్లి వరకు టవల్ రోడ్డు వేయాలని అలాగే సిల్క్ చార్ట్ మండలంలోని గంగారం గేట్ నుండి అధ్యమార్గం మీదుగా ఫైజాబాద్ వరకు నూతన డబల్ రోడ్డు నిర్మించాలన్నారు. కౌడిపల్లి మండలంలో వెంకట్రావుపేట నుండి వెంకటాపూర్ వరకు మరియు ఉజరంపేట మీదుగా దుంపలకుంట వరకు డబల్ రోడ్డు నిర్మించాలన్నారు. అల్లాదుర్గ మండల కేంద్రం నుండి వయా జగిర్యాల నుండి అల్లాదుర్గం ఐబి వరకు రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. అల్లాదుర్గం ఐ.బి నుండి వయా వట్పల్లి మీదుగా జయరాబాద్ ప్రధాన రహదారి వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలన్నారు. నాగపూర్, చేగుంట, నార్సింగ్, మాసాయిపేట, కౌడిపల్లి, కొల్చారం, పాపన్నపేట, టేక్మాల్, మెదక్, నర్సాపూర్, వెల్దుర్తి మండలాలలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అందులో పోడు పట్టాలు ఇచ్చే భూములతో పాటు బిన్నీ తొలగించే భూములు ప్రభుత్వ భూమిగా గుర్తించి పట్టా సర్టిఫికెట్ ఇచ్చే భూములు ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కారం చేయాలన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: బొప్పని పద్మ

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ అన్నారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా పోడు భూములతో పాటు ఇతర ధరణీ సమస్యలున్నాయన్నారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అదే వి ధంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడమే కాకుండా వేతనాల్ని రెగ్యులర్‌గా చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన పేదలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరెంకల మల్లేశం, బాలమణి, జిల్లా కమిటీ సభ్యులు గౌరి, సంతోష్, అజయ్, జిల్లాలోని వివిధ గ్రామాల భూ సమస్య, రోడ్డు సమస్య, ఇండ్ల సమస్యలు, ఉపాధి హామీ సమస్యల బాధితులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక 'ప్రజావాణి'



-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
-ప్రజావాణిలో 65 ఫిర్యాదులు
నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాసమస్యల పరిష్కారా వేదికగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి అని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 65 ప్రజావాణి అర్జీల్లో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతీ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ సంగారెడ్డి

2

మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | www.navatelangana.com


## 16న కేఎస్‌పీపీ పట్టభద్రుల దినోత్సవం

-ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

**నవతెలంగాణ-పటాన్‌చెరు:** ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో నిర్వహించనున్నారు. పబ్లిక్ పాలసీ స్నాతకోత్తర (పీజీ) డిగ్రీని పూర్తిచేసిన దాదాపు 30 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు హాజరు కానున్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్, ఉపకులపతి ఎర్రోల్ డిసౌజా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, కేఎస్ పీపీ డీన్, రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. పాలనలో నాయకులను ప్రోత్సహించాలనే తన లక్ష్యాన్ని కేఎస్ పీపీ కొనసాగిస్తున్నందున, ఈ కార్యక్రమం ప్రజాక్షేత్రంలో అర్థవంతమైన మార్పును నడిపించడానికి భవిష్యత్ సహచరులకు ప్రేరణగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు



-టీజీఐఐసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి
-నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే
నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని నారాయణ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమె, ఎంఈఓ విద్యాసాగర్, గౌరవ అతిథులు జీఎం గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డీజీఎం వల్లికుమార్, ఆర్అండ్ డీహెడ్ స్వాతి లక్ష్మి, సంగీత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, జెడ్‌సీఓలు తేజస్వి సంతోష్, ఏవో అజయ్, ఏడీ అశోక్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

పటాన్చెరువు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. చైర్మెన్, డైరెక్టర్ల ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం తరఫున కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ మునీర్, స్థానిక నాయకులు మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై స్పీడ్ బ్రేకర్లకు రంగులు

నవతెలంగాణ-మునిపల్లి



మునిపల్లి మండలంలోని మేళ సంఘం వద్ద ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు కుతుబోద్దీన్ స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేశారు. మండలంలోని కంకోలు నుంచి రాయికోడు మండలంలోని కప్పాడు వరకు గల ఆర్ అండ్ బి రహదారిపై నిత్యం వందలాది వాహనాలు వెళ్లుంటాయి. అయితే రాత్రి వేళల్లో స్పీడ్ బ్రేకర్లు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించిన స్థానిక నాయకులు కుతుబుద్దీన్ తన సొంత ఖర్చుతో స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు రంగులు వేయడం పట్ల స్థానికులు, వాహనాదారులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామీణ వాతావరణంపై అవగాహన

నవతెలంగాణ జహీరాబాద్



ఉద్యానవన విద్యార్థులకు గ్రామీణ వాతావరణంపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థుల చేత రంజోల్ గ్రామంలో భాగస్వామ్య గ్రామీణ అనుభవ (పీ ఆర్ ఏ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా నుంచి రైతుల పొలాల వద్దకు వెళ్లి సాగు మెలుకువలు నేర్చుకున్నామన్నారు. అందులో భాగంగానే ఈ రోజు గ్రామం రూపు రేఖలు వివిధ రంగులను ఉపయోగించి ముగ్గు చిత్రించి ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, మందిరాలు చర్చ్ మజీద్ మొదలగు వాటిని గుర్తించి అదే విధంగా కాల పట్టిక ద్వారా ఏయే సౌకర్యాలు ఎప్పుడూ అందుబాటులోకి వచ్చాయి అనే అంశంపై అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో గల ఎర్ర మట్టి నెలల్లో సాగు చేసే పంటలు, నల్ల రేగడి నేలల్లో సాగు చేసి పంటలు, అదే విధంగా ఇక్కడ పాడు మట్టి నేలలు కూడా ఉన్నాయని అక్కడ సాగు చేసే పంటలు వ్యవసాయ కూలీల నిష్పత్తి జనాభా సౌకర్యాల కల్పన వంటి అంశాలను తెలుసుకొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బాబు సుధీర్ రెడ్డి ,ఖలీల్, చంద్రాస్ రాములు, వసీం, రంజిత్, చంద్రశేఖర్, ఎసప్ప, రామచందర్, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## 120 గ్రాముల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-మునిపల్లి

వాహనాలను పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఒక స్కూటీలో అనుమాన స్పందనంగా నల్ల కవర్లో గంజాయి తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం పరుచుకున్న ఘటన మునిపల్లి మండలం కంకల్ టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది. ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు.. ఎండు గంజాయి రవాణ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కంకల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక యాక్టివా స్కూటీలోఎండు గంజాయి ఉండడంతో ఆ ఇద్దరి వ్యక్తులు మహమ్మద్ ఆయుబ్ అలీ, షేక్ సమీర్‌ని అదుపులోకి తీసుకొని విచారించగా ఇట్టి గంజాయిని బీదర్‌లో ఇరానీ గల్లీలో ఇర్ఫాన్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశామని తెలిపారు. ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసి జైలుకి తరలించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేసులో మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ పోలీస్ సిబ్బంది, హనీఫ్, పాండు, తుకరం, దత్తు, సునీల్‌లు చాకచౌక్యంగా వ్యవహరించి నందుకు కొండాపూర్ సీఐ వెంకటేష్ వారిని అభినందించారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్
నవతెలంగాణ-సంగారెడ్డి

ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాస భలను జయ ప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా సంగారెడ్డి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు అర్జున్, ఎస్ఎఫ్ఐ నాయకులు, కిరణ్,అనిల్ , శేఖర్, రాజు, నవీన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# వట్‌పల్లి అభివృద్ధికి మహర్దశ



-రోడ్డు ఇరువైపులా 60 ఫీట్ల వెడల్పు
-రూ.300 కోట్లతో ప్రారంభం కానున్న రోడ్డు విస్తరణ పనులు
నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మండల అభివృద్ధికి మహర్దశ మొదలైందని చెప్పాలి. ఎందుకంటే మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులకు త్వరలో శ్రీకారం చుట్టబోతున్నారని సమాచారం. రూ. 300 కోట్లతో ప్రారంభం కానున్న ఒక కిలోమీటర్ రోడ్డు ఇరువైపులా 60 ఫీట్ల వెడల్పు విస్తరణ పనులతో తీరనున్న కష్టాలు, స్ట్రీట్ లైట్లు, డివైడర్స్, సైడ్ డ్రైన్స్, అభివృద్ధితో మారనున్న రూపురేఖలు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంత్రి దామోదర రాజనర్సింహ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రూ.11 కోట్లకు పైగా నిధులను మంజూరు చేయించడంతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలైన తాసిల్దార్, ఎంపీడీవో, ఐకేపీ భవనాలకు స్థల పరిశీలన కూడా పూర్తయినట్లు తెలిసింది. మరో అడుగు ముందుకు వేసి మండల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు రూ.300 కోట్లతో రోడ్డు వెడల్పు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఒక కిలోమీటర్ పొడవునా రోడ్డుకు ఇరువైపులా 60 ఫీట్ల వెడల్పుతో విస్తార పనులు చేపట్టి మధ్యలో డివైడర్స్ నిర్మాణ పనులు చేపడుతూ, వాటి మధ్యలోనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. రోడ్డుమీద ఎక్కడ కూడా మురికి నీరు ప్రవహించకుండా సైడ్ డ్రైన్స్ వంటి పనులను చేపట్టుటకు అనుమతులు కూడా పూర్తయినట్లు సమాచారం.పనులు చేయుటకు హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడని, గత వారం 10 రోజుల కిందట వ్యాపారస్తులకు, దుకాణ సముదాయ దారులకు నోటీసులు కూడా అందజేశారు. అంతేకాకుండా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకి ఇరువైపులా 60 ఫీట్ల వరకు మార్కింగ్ కూడా చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా గత కొన్ని ఏండ్లుగా రేకుల షెడ్లు నిర్మించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు కూడా షెడ్లను తొలగిస్తున్నారు. త్వరలోనే రోడ్డు విస్తారణ పనులు ప్రారంభించనున్నట్లు ఆర్ అండ్‌బీ అధికారులు తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎవ్వరికి ఎటువంటి మినహాయింపు లేదని అభివృద్ధి పనులకు అందరూ సహకరించవలసిందేనని అధికారులు చెబుతున్నారు. మరో రూ.200 కోట్లను అదనంగా ఖర్చు చేయనున్నట్లు మంత్రి సన్నిహితుల ద్వారా సమాచారం. వట్పల్లిని సిద్దిపేట తరహాలోనే అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి దామోదర రాజనర్సింహ కృత నిశ్చయముగా అభివృద్ధిలో తిరుగులేని నేతగా దూసుకుపోతున్నాడని ప్రశంసల జల్లు పరవళ్ళు తొక్కుతున్నది.

## జోరుగా ఉపాధి హామీ పనులు



**నవతెలంగాణ-మనూర్:** మండలం పరధిలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. బాధల గావ్, బెల్లాపూర్ తదితర గ్రామాల లో పనులు జరుగుతు న్నాయి. గ్రామ క్షేత్ర అధికా రులు పనులను పర్యవేక్షణ చేస్తు, నిబంధనలు, కొలతల ప్రకారం పనులను చేయిస్తున్నారు. కూలీలకు నీరు నీడ కరువు. ఎండలో కూలీల పనులు చేస్తున్నారు కానీ వారికీ త్రాగడానికి నీరు లేదు నీడ లేదు నాల్గు గంటలు పని చేయవలసిన పరిస్థితి ఉంది. గతంలో కూలీలకు నీరు నీడ వైద్య సౌకర్యాలు ఉండేవి. అలాంటి సౌకర్యాలు లేవు పని సమయం పెంచారు అని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోని కూలీలకు ఎండ తీవ్రంగా ఉన్నందున పని సమయం తగ్గించాలి అని కోరుచున్నారు.

## రాజ్యాంగ రక్షణే ఏఐసీసీ లక్ష్యం

-ఎంపీ సురేష్ షేట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఏఐసీసీ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు.. జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని పైడిపల్లి, రుద్రారం, జగన్నాథ్ పూర్ గ్రామాల్లో జై సంవిధాన్‌ను నిర్వహించారు. అంతకముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ఇంచార్జ్ ధనలక్ష్మి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణకై స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల ప్రతిష్ఠలను దెబ్బతీయాలని చూస్తున్న బీజేపీ సర్కార్‌కు బుద్ధి చెప్పాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఆయన రచించిన రాజ్యాంగంపై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, తాహెర్ మండల అధ్యక్షులు, రమేష్ చౌహాన్, జగదీష్, రాజు, వినోద్ పాటిల్, పండరి రెడ్డి, లక్ష్మి మాజీ సర్పంచ్, సంగమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



## అక్రమంగా పట్టా మార్పిడి..తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

-పట్టాదారులకు న్యాయం చేయాలి
-కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
-విచారణ జరిపి న్యాయం చేస్తామని ఆర్డీఓ హామీ
నవతెలంగాణ-సంగారెడ్డి



అక్రమంగా పట్టా మార్పిడి చేసిన కొండాపూర్ పాత తహసీల్దార్ ఆర్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని పట్టాదారులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద పట్టాదారులు ఆందోళన దిగారు. అడిషనల్ కలెక్టర్ ఆర్డీఓను కలిసి కొండాపూర్ తహసీల్దార్ సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన వారికి మద్దతు తెలుపుతూ వారి న్యాయమైన సమస్యను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 194/ఆ1/2 లో గల రెండు ఎకరాలు ఆరు గంటల భూమిని 2018లో బి.జయరాములు టి.జర్నయ్య భూమి కొనుగోలు చేసి పొజిషన్‌లో ఉన్నారు. దుర్గయ్య తన కొడుకు ధనరాజ్ తనను చూడట్లేదని కోర్టుకు ఆశ్రయించడంతో 2014లో దుర్గయ్యకు కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని కానీ ఆ తర్వాత ధనరాజు వేరేవారికి భూమి అమ్ముకున్నాడు. ఆ మరో మారు భూమి అమ్మినారు అతని వద్ద 2018లో భూమి కొనుగోలు చేసిందన్నారు. అప్పటికి ఈసీ పట్టా అన్ని క్లియర్ ఉన్నాయని అని అన్నారు. ఆ భూమి దగ్గరకు వచ్చి దుర్గయ్య గొడవ చేయడంతో కోర్టును ఆశ్రయించినారు. ఇప్పటికీ కోర్టులో పెండింగ్లో ఉన్నదన్నారు. కోర్టులో పెండింగ్లో ఉండగా కొండాపూర్ పాత తహసీల్దార్ 2025 మార్చి 23న అక్రమంగా పట్టా మార్పిడి చేయడం దారుణమన్నారు. ఎటువంటి విచారణ లేకుండా, పట్టాదారులకు కనీసం నోటీసు ఇవ్వకుండానే ఏలా పట్టా మార్పిడి చేస్తారని ప్రశ్నించారు. మోసం చేస్తూ చట్టానికి వ్యతిరేకంగా పట్టాదారులకు అన్యాయం చేసి పట్ట మార్పిడి చేసిన పాత తహసిల్దార్, ఆర్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఈ సర్వే నంబర్లు రెండో ఆరు గంటల భూమిని బ్లాక్‌లో పెట్టాలని పట్టాదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పట్టదారుల న్యాయం జరిగేంతవరకు అండగా ఉండి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు జైపాల్, జర్నయ్య, మాణిక్యం, జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాల నూతన తహసీల్దార్లు బాధ్యతల స్వీకరణ

### తహసీల్దారుగా ఎం.పరమేశం

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల నూతన తహసిల్దార్‌గా ఎం.పరమేశం సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో పనిచేసిన్న టువంటి గంగా భవాని బదిలీలో భాగంగా మునిపల్లికి వెళ్లగా సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి ఏవోగా విధులు నిర్వహించిన ఎం.పరమేశం గుమ్మడిదల తాహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పరమేశం మాట్లాడుతూ.. రెవెన్యూపరమైన ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరించడానికి తను శాయశక్తులకు కృషి చేస్తానని సూచించారు.

**తహసీల్దారుకు ఘన సన్మానం**

గుమ్మడిదల నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎం.పరమేశంను మాజీ జెడ్పీటీసీ సీహెచ్ కుమార్ గౌడ్ నాయకులతో కలిసి సోమవారం శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు.

### కంది నూతన తహసీల్దార్‌గా ఆశ జ్యోతి

నవతెలంగాణ-కంది



కంది మండలనికి నూతన తహసీల్దార్‌గా ఆశ జ్యోతి సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. గతంలో ఉన్న తహసీల్దార్ విజయలక్ష్మి జిల్లా కలెక్టరేట్‌లో సూపర్ డెంట్ (హెచ్)గా బదిలీపై వెళ్లారు.

### అమీన్‌పూర్ తహసీల్దార్‌గా ఎన్.వెంకట స్వామి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ నూతన తహసీల్దారుగా ఎన్.వెంకటస్వామి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం అమీన్‌పూర్ తహసీల్దార్ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. వెంకటస్వామి మనూరు మండలం నుంచి అమీన్‌పూర్‌కి బదిలీపై వచ్చారు. అనంతరం నూతన తహసీల్దార్ వెంకటస్వామిని డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఆర్ఐలు రఘునాథరెడ్డి, శ్రీమాన్, రెవెన్యూ సిబ్బంది, కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆందోల్ తహసిల్దార్‌గా ఉమా శంకర్


నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ నూతన తహసిల్దారుగా ఉమా శంకర్ సోమ వారం స్థానిక కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన విష్ణు సాగర్‌ను మనూరు మండలానికి బదిలీపై వెళ్లారు. సిర్గాపూర్ మండల తహసీల్దారుగా పనిచేస్తున్న ఉమా శంకర్‌ను అందోల్ మండలానికి బదిలీ చేశారు.

### మునిపల్లి తహసీల్దారుగా గంగాభవాని

నవతెలంగాణ-మునిపల్లి



మునిపల్లి మండల తహసీల్దారుగా గంగాభవాని పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా తహసీల్దారు గంగాభవాని మాట్లాడుతూ..ఏదైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులు నేరుగా తహసీల్దార్ కార్యాలయం సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన తహసి ల్దార్ గంగాభవానికి తాసిల్దారు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కృపాదనం, ఆర్ఐ సుభాష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### మనూర్ తహసీల్దార్‌గా విష్ణు సాగం

నవతెలంగాణ-మనూర్.



మనూర్ మండలం నూతన తహసీల్దార్‌గా విష్ణు సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు వెంకట స్వామి తహసీల్దార్‌గా విధులు నిర్వహిం చని బదిలీలో అమిన్‌పూర్‌కు వెళ్లారు.

## మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి

-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నాయికోటి భోజయ్య, ఉప్పరి రమేష్
-పటాన్‌చెరు మున్నూరు కాపు సంఘం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం.
-అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
నవతెలంగాణ-పటాన్ చెరు

మున్నూరు కాపుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లనున్నట్లు పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయికోటి భోజయ్య, ఉప్పరి రమేష్ లు అన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటు కార్యవర్గ సభ్యులందరు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గంలో మున్నూరు కాపు కుల సభ్యులందరికీ సముచిత న్యాయం జరిగేలా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు కొత్త హామీలకు శ్రీకారం చుట్టామన్నారు.

గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్య, ముఖ్య సలహాదారుడిగా నర్ర బిక్షపతి, గౌరవ సలహాదారులుగా కాసాల శంకర్, బాయికాడి పెంటయ్య కోశాధికారిగా గాదె మహేందర్, సహాయ కోశాధికారిగా మేకల శివకుమార్ ఉపాధ్యక్షులుగా నాయికోటి జీతయ్య, కాసాల యాదయ్య ,నర్ర రామారావు ,మైలారం అశోక్ , గాదే సుధాకర్, యంజాల మల్లేష్ కార్యదర్శులుగా కొడకంచి భార్గవ్, మేకల జగదీష్, సంయుక్త కార్యదర్శులుగా గాదె శ్రీనివాస్, సంజీవ్, నాయి కోటి సత్యం, నర్రా సత్యనారాయణ, ఉప్పరి అభిషేక్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా యంజాల రాజేష్, మున్నూరు విక్రం, మల్లం పవన్, నాయికోటి శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



### అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

మున్నూరు కాపు సంఘం కొత్త పాలక మండలిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్, ఎట్టయ్య, టప్పా కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, ఉప్పరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మహాసభను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-కొండాపూర్:** ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ప్రజా సమస్యలను బాధ్యతగా తీసుకొని వివిధ కళారూపాలను ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఏకైక ప్రజాకళ సంస్థ ప్రజానాట్యమండలని సంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి సహాయ కార్యదర్శి వి.యేసు అన్నారు. మండల కేంద్రంలో ప్రజానాట్య మండలి సభ్యత్వం చేయిస్తూ ఈ నెలలో జరిగే మహాసభను విజయవంతం కోసం మండలంలోని కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో సలమన్, ప్రశాంత్, రాజు, ప్రవీణ్, సుధాకర్ పాల్గొన్నారు.

## జిల్లాలో దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

-దాడులు చేస్తున్నావారిపై కఠిన చెర్యలు తీసుకోవాలి
-సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి
నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబెద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కే.జగన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్ సామజికొద్యమ సీనియర్ నాయకులు ఎం.అనంతయ్య కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ.. ఇటీవల జిల్లాలో దళిత గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పుల్కల్ మండలం గొంగ్లూరు గ్రామానికి చెందిన సీనియర్ దళిత నాయకులు పల్లె సంజీవయ్య కుటుంబంపై భూస్వామి సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళి కృష్ణ తన గుండాల చేత దాడి చేసారన్నారు. పల్లె క్రాంతిని కిడ్నప్ చేయాలనీ చూసారని అంతకుముందే ఆ గ్రామానికి చెందిన వారిపై దాడిచేస్తే అతని పై కేసులు పెట్టారని వెంటనే అతనిపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. కొండాపూర్ మండలం ఎదుర్గూడెం గ్రామంలో దళితులు కిష్టయ్య మోహన్ రాజు భూమి వద్ద అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన వారు దాడి చేసారన్నారు. సదాశివపేటలోకులం పేరుతో దూషించారాని జిల్లాలో అనేక చోట్ల దాడులు అవమానాలు చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చేర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ కుమార్ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, నాయకులు మొగులయ్య, యాదగిరి, జిల్లా సురేష్, హనుమంతు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అలవాట్లపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఆరోగ్య అలవాట్లపై అవగాహన ఉండాలని హెచ్ఎం సఫియా సుల్తానా అన్నారు. సోమవారం రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. .ఆరోగ్య అలవాట్లు, గుడ్ ఫుడ్ జంక్, దంత సంరక్షణ, హ్యాండ్ వాష్, సేఫ్టీ పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సఫియా సుల్తానా, ఏపీసీ చైర్మెన్ రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

నవతెలంగాణ
3
మెదక్
మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

## సీసీ రోడ్లు వేశారు.. మొరం పోయడం మరిచారు

- ఇబ్బందులు పడుతున్న మండలవాసులు



**నవతెలంగాణ-నిజాంపేట**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నిజాంపేట మండలానికి సీసీ రోడ్ల కోసం లక్షల కొద్ది నిధులను కేటాయించారు. మండల కేంద్రంలో దాదాపు రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేశారు. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సీసీ రోడ్డుకు ఇరువైపులా మొరము ఇప్పటి వరకు పోయలేదు. సీసీ రోడ్లు వేసి 6 నెలలు గడిచినా నేటికీ మొరము పోయకపోవడమేమిటని నిజాంపేట గ్రామస్తులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో యాక్సిడెంట్లు జరుగడం వల్ల సీసీ రోడ్డు మీద నుంచి పోయే వాహనాదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డుకు ఇరువైపులా మొరము పోసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుంది

- దళారులను నమ్మి మోసపోవద్దు



**నవతెలంగాణ-నిజాంపేట**

రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండలంలో కే.వెంకటాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు సన్న బియ్యంతోపాటు ముందుగానే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, ఎండి నజీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, లింగం గౌడ్, కాకి రాజయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-చేగుంట**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే తమ లక్ష్యమని ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు పుర్ర ఆగం, దశరథం, పొట్టి బాబు, ఎర్ర నాగులు, మైసయ్య డప్పు చంద్రయ్య పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నవతెలంగాణ-శివ్వంపేట**

మండలంలోని చిన్నగొట్టిముక్కుల సహకార ఆంజనేయస్వామి దేవాలయ ఫౌండర్ చైర్మెన్, కొత్తపల్లి గ్రామానికి చెందిన భాస్కరరాయని ఆంజనేయ శర్మ మాతృమూర్తి సరస్వతి ఆదివారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సరస్వతి మరణించడం బాధాకరమని, ఆంజనేయ శర్మ కుటుంబానికి మేమంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట నూతన ఎస్సైగా రాజేష్



**నవతెలంగాణ-నిజాంపేట**

నిజాంపేట నూతన ఎస్ఐగా బండి రాజేష్ సోమవారం చార్జ్ తీసుకున్నారు. రాజేష్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై నిజాంపేటకు వచ్చినారు.

## చందూరు గ్రామంలో ఘనంగా బీరప్ప జాతర

**నవతెలంగాణ-చిలిపిచేడ్**



మండల పరిధిలోని చందూరు గ్రామంలో ఘనంగా బీరప్ప జాతర నిర్వహించారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లలు 5 ఏండ్లకు ఒకసారి నిర్వహించే ఈ జాతర ప్రత్యేకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-నర్సాపూర్**

మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని చైతన్యపురి కాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల కథలు ప్రకారం నర్సాపూర్ పట్టణంలోని చైతన్యపురి కాలనీకి చెందిన మల్లెపూల వెంకటేష్ (45) వృత్తి ఆటో డ్రైవర్, గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిసై ఇంటి వారితో తరచూ గొడవ పడేవాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో బాగా మద్యం తాగి వచ్చి అతని భార్య సంతోష, కుటుంబ సభ్యులతో గొడవ పడగా వాళ్ల మందలించి రాత్రి మూడు గంటల వరకు పడుకోబెట్టినారు. తదుపరి మరుసటి రోజు అనగా సోమవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఇంటి లోపల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అని భార్య సంతోష, కుటుంబ సభ్యుల తెలిపారు. భార్య సంతోష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాందాస్‌గూడలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

- కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి
- మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి
- మాజీ జెడ్పీటీసీ శేష సాయి రెడ్డి
- బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మురళి యాదవ్

**నవతెలంగాణ-చిలిపిచేడ్**



మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా సీతారా ముల కల్యాణోత్సవం బిక్షపతి జ్ఞానేశ్వర్ బ్రదర్స్ జరిపించారు. అనంతరం బిక్షపతి జ్ఞానేశ్వర్ బ్రదర్స్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిలుముల శేష సాయి రెడ్డి, నర్సాపూర్ నియోజ కవర్గ ఇన్చార్జ్ ఎర్ర గొల్ల మురళి యాదవ్, మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్

- సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే కరెంట్ మీటర్ అని ప్రజలకు వేధింపులు
- ఓ బడా కాంట్రాక్టర్‌కు అనుమతి లేకుండా విద్యుత్ నిరంతర సరఫరా

**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**



మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం నిర్మాణ పనులకు విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఐటీసీ నిర్మాణ పనులకు కరెంటు మీటర్ లేకుండానే రెండు ట్రాన్స్ ఫార్మర్‌ల నుంచి గత కొన్ని నెలలుగా అక్రమంగా విద్యుత్తు చౌర్యం చేస్తుంటే మండల విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత సిబ్బంది మండల కేంద్రంలోని విధులు నిర్వహిస్తూ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో ఓ కాంట్రాక్టర్ తన పలుకుబడితో విద్యుత్ అధికారులతో కుమ్మక్కై, అక్రమ విద్యుత్ వినియోగిస్తున్నాడు. విద్యుత్ అధికారులు గ్రామాలలో సామాన్యుడు ఇల్లు నిర్మాణం చేపడితే కరెంటు మీటర్ లేదని, సంబంధింత లైన్‌మెన్స్ ప్రజలను ఇబ్బందులు పెట్టే కరెంటు అధికారులు మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిసి నిర్మాణ పనులకు ప్రభుత్వ రైతు వేదిక సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి రైతుల త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి యదేచ్చగా గత కొంతకాలంగా కరెంటు వినియోగిస్తున్నా విద్యుత్‌శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఐటిసి నిర్మాణం కోసం మూడు కోట్ల వ్యయంతో నిర్మాణ టెండర్ ద్వారా ఓ బడా కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. సదరు కాంట్రాక్టర్ విద్యుత్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే విద్యుత్ అక్రమంగా వినియోగిస్తున్నారు. ఐటిసి నిర్మాణ పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా విద్యుత్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో సామాన్య ప్రజలకు ఒక విధంగా బడా కాంట్రాక్టర్‌కు మరో విధంగా అధికారులు పని చేయడంతో కాంట్రాక్టర్‌కు అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐటీసీ నిర్మాణంలో నాణ్యత లోపంగా ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### విద్యుత్ వాడుతున్నది వాస్తవమే
**ట్రాన్స్‌కో ఏఈ వినోద్ చౌదరి**

ఈ విషయమై సంబంధిత ట్రాన్స్ కో ఏ ఈ వినోద్ చౌదరిని వివరణ కోరగా మేము గతంలో అక్కడికి వెళ్లి చూసాము. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆ కాంట్రాక్టర్ కరెంటు వాడుతున్నది వాస్తవమే. ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తానని తెలిపారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ ఇటుక బట్టీలు

- సారూ... ఇది సాధ్యమేనా..?
- చిలిపిచెడ్ మండలంలో అనుమతుల్లేని ఇటుక బట్టీలు ఎన్నో
- వ్యవసాయ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు
- పట్టించుకోని రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులు



**నవతెలంగాణ-చిలిపిచేడ్**

మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో అక్రమ ఇటుక బట్టీలు బగ్గు మంటున్నాయి. బట్టీల వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారు. పేదలు వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన పోరం పోగు భూములను వ్యవసాయానికే వాడాలి. అలా కాకుండా రైతుల అమాయకత్వాన్ని, పేదరికాన్ని ఆసరా చేసుకుని కొందరు వ్యాపారులు వారి వద్ద నుంచి అసైన్డ్ భూమిని లీజుకు తీసుకొని యదేచ్ఛగా అక్రమ ఇటుక వ్యాపారం కొనసాగిస్తున్నారు. చిలిపిచేడు మండల పరిధిలోని ఫైజాబాద్ శివారులోని 140/1, 156 సర్వే నంబర్లలో ఇటుక బట్టీ వ్యాపారాలు ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు మాత్రం ఆవైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తూ లక్షలు అర్జిస్తున్నారు. అసైన్ భూముల్లో కమర్షియల్ వ్యాపారాలు చేయడమే గాకుండా వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకల తయారీకి అవసరమయ్యే మట్టిని సేకరిస్తున్నారు. మైనింగ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఒక్క పైసా చెల్లించడం లేదు. నాలా కన్వర్షన్ చేయకుండా అసైన్ భూముల్లో బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. కలప, మట్టి వంటి స్థానిక వనరులను అనుమతి లేకుండా ఉపయోగిస్తున్నారు. ఇటుక బట్టీ ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలంటే సంబంధిత శాఖకు దరఖాస్తు చేసుకోవాల్సిందే. దాంతో పాటు రెవెన్యూ, ఇరిగేషన్ సహ పలు శాఖల నుంచి ఎన్‌ఓసి తీసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయానికి పనికిరాని భూమి అని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించాలి. అదేవిధంగా వ్యవసాయేతర భూమిగా తర్జుమా (నాలా కన్వర్షన్) చేయాలి. కానీ ఇవేమీ పట్టకుండా వ్యాపారులు గత కొన్నేళ్లుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నా అధికారులు అడ్డుకోవడం లేదు. నోటీసులు ఇవ్వడం లేదు. బట్టీలను సీజ్ చేయడం లేదనే ఆరోపణలున్నాయి.

### విచ్చలవిడిగా స్థానిక వనరుల దుర్వినియోగం

ఇటుక బట్టీ నిర్మాణానికి కావలసిన మట్టి, కలప, విద్యుత్ వంటి స్థానిక వనరులను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారు. ఇటుకల నిర్మాణానికి అవసరమయ్యే మట్టిని భూగర్భ శాఖ అనుమతులు లేకుండా ఇష్టారీతిన జేసీబీలతో తవ్వుతున్నారు. పచ్చి ఇటుకలను కాల్చడానికి వేప, తుమ్మ వంటి చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా నరికివేసి బట్టీలకు తరలిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు టింబర్ డిపోల్లో తనిఖీ చేస్తున్నారే తప్ప ఇటుక బట్టీల వైపు తొంగి చూడడం లేదు. అదేవిధంగా వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్‌ను సైతం ఉపయోగిస్తూ విద్యుత్ చోరీకి పాల్పడుతున్నారు. దీనిపై అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకుంటారా, లేదా అక్రమార్కులకు వత్తాసు పలుకుతారా,అన్నది వేచి చూడాల్సిందే.

## సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రాంపూర్‌లో లబ్దిదారు ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్



**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

సన్న బియ్యం పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది పొందిన కుటుంబాలకు పథకం వల్ల చేకూరనున్న ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్‌లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్దిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం సన్నబియ్యం లబ్దిదారు దుర్గ రాజు ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారు దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం తమ కుటుంబానికి ఎంతోమేలు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను, 7 లక్షల మంది లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్దిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామాన్ని సందర్శించడానికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీఓ రఫీక్ ఉన్నీసా, ఎంపీఓ కృష్ణవేణి సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

**నవతెలంగాణ-నిజాంపేట**

మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో ఈ నెల 14న గంగపుత్రుకుల ఆరాధ్య దైవమైన శ్రీ గంగభావని విగ్రహ ప్రతిష్ఠ కల్యాణానికి హాజరు కావాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి గంగపుత్ర కుల సంఘ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర కుల సంఘ సభ్యులు ఉన్నారు.



## నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలి

- గామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



**నవతెలంగాణ-మనోహరాబాద్**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించే వరకు చేపట్టనున్న నిరవధిక సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పిలుపునిచ్చారు. మండలంలోని కార్మికులు సోమవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి రూపాగౌడ్‌లకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ పనిని నమ్ముకొని సేవలు అందిస్తున్న కనీస వేతనాలు గాని, ఉద్యోగ భద్రత గాని, లేకపోవడంతో ఇటు వంటి పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా విత్తనాలు చెల్లిస్తానన్న హామీ నేటికీ నెరవేరలేదని గత ప్రభుత్వం ఇప్పటికి మంత్రులు స్వయంగా కనీస వేతనం అమలు చేస్తామని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని ఉద్యోగ భద్రత కల్పిస్తానని 34 రోజులు సమ్మె సందర్భంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు.

### ఇన్సూరెన్స్ లేక వీధిన పడ్డ కుటుంబాలు

ఆరు నెలలుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీ చేయించినప్పటికీ ఎస్‌టీఓలలో నిధులు లేక నిలిచిపోయాయి, తప్ప వేతనాలు వచ్చిన పరిస్థితి లేదన్నారు. గత ఆరు నెలలుగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల జిల్లాలో సుమారు 50 పైన కార్మికులు చనిపోయారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితుల్లాని వివక్షతతో మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. 51 జీవో సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కార్మికులకు పర్మనెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు పోరాటాలు ధర్నాలు చేస్తున్న నిప్పుల మీద నీళ్ల చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, శోభ, బాలమణి, నవనీత, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి

- మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలతో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర
- సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభం
- నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి
- జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సువాసిని రెడ్డి

**నవతెలంగాణ-నర్సాపూర్:** భారత రాజ్యాంగం ప్రపంచం లోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సువాసిని రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని తుజాల్పూర్, తిరుమలపూర్ గ్రామాల లో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశంతో పాటు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలు 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు జై భీమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపె డుతున్నారని ఇట్టి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసు కువెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు వారు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా ఉప యోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో గాంధీ అంబేద్కర్ చిత్రపటాలతో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేశారు. అనంతరం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ మాచునూరి రాజు యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



**నవతెలంగాణ-నర్సాపూర్**

పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు .నర్సాపూర్ పట్టణానికి చెందిన ఎండి జుబ్బేనిసా అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. అయితే ముఖ్యమంత్రి సహాయదు నిధి నుంచి మంజూరైన రూ.15 వేల చెక్కును సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే సునీత రెడ్డి నివాసంలో లబ్దిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, ప్రసాద్, షేక్ హుస్సేన్, మహమ్మద్, రాకేష్ గౌడ్, హైమద్ ఉన్నారు.

## ఫ్లెమింగ్ కంపెనీ సహకారంతో తోడ్పాటు

- ఫ్లెమింగ్ ఎండీ ప్రకాష్



**నవతెలంగాణ-శివ్వంపేట**

నవాబ్ పేట ఫ్లెమింగ్ లాబరోటారీస్ కంపెనీ సహకారంతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు మరింత తోడ్పాటు అందిస్తామని ఫ్లెమింగ్ లాబరోటారీస్ కంపెనీ ఎండీ ప్రకాష్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాంకుమార్ అన్నారు. కంపెనీ సహకారంతో నూతనంగా నిర్మించిన రైతు భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వ్యవసాయంలో అవలంబించే మెలుకువలు, సూచనలు తెలుసుకునేందుకు రైతులందరు ఒక చోట సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా రైతు భవనం నిర్మించుకోవడం లాభాదాయకమని, అందుకు ఫ్లెమింగ్ సహకారం అందించడం గర్వంగా ఉందన్నారు. రైతు భవనానికి సహకారం అందించిన ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ ప్లాంట్ హెడ్ మల్లికార్జున్, హెడ్ ఎచ్ఆర్ మనోహర్, యూనిట్ ఎచ్ఆర్ రాజేంద్ర, గ్రామ నాయకులు, కంపెనీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడ్స్ వ్యాధితో యువకుడు మృతి

**నవతెలంగాణ-నర్సాపూర్:** పిడ్స్ వ్యాధితో యువకుడు మృతి చెందిన సంఘటన రుస్తుంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల కథలు ప్రకారం పోలీసులు ప్రకారం గ్రామానికి చెందిన కర్రే అనిల్ వయస్సు (26) వృత్తి కూలీ పని అయితే అనిల్ గత కొన్ని సంవత్సరాలుగా పిడ్స్ వ్యాధితో బాధపడేవాడు అయితే శనివారం ఉదయం సమయంలో కూలీ పనులకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్ళాడు. కానీ రాత్రి అయిన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో గ్రామ శివారులోని పంట పొలాల మధ్యలో పిడ్స్ రావడంతో అక్కడే పడిపోయి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

## గ్రామైక్య సంఘాలు స్త్రీ నిధి రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి**



**నవతెలంగాణ-మనోహరాబాద్**

గ్రామ ఐక్య సంఘాల నిరుపేద సభ్యులు సంఘాల ద్వారా శ్రీనిధి ద్వారా రుణాలను పొంది ఆర్థిక వనరులను సమకూర్చుకొని వ్యాపారాల ద్వారా అభివృద్ధి చెందాలని డీఆర్డీఓ సరస్వతి సూచించారు. మండల కేంద్రంలో సంఘం సభ్యురాలు పాశం స్వప్న ఏర్పాటు చేసుకున్న కిరణ్ షాపును సోమవారం అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘాలలోని పేద నిరుపేద సభ్యులందరూ గ్రామ సంఘం అప్పులు గాని, శ్రీనిధి నుంచి అప్పులు గాని, బ్యాంకులు ద్వారా తీసుకున్న రుణాలు గాని, ఆదాయ మార్గంలో వారి నైపుణ్యాలను బట్టి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. జీవితంలో దీర్ఘాలికంగా ఆదాయం వచ్చే విధంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పెంటా గౌడ్, సీసీలు గ్రామ సంఘం లీడర్లు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ





**నవతెలంగాణ-చేగుంట**

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి, చిన్న శివునూర్ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం బాధితులకు అందజేశారు. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోళ్ల రంజిత్‌కు రూ.37,500 చెక్కు, చిన్న శివునూరు గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేశంకు రూ.28,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, యూ త్ అధ్యక్షులు మోహన్ నాయక్, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, సత్యం పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రానికి చెందిన పాక ప్రియాంకకు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదల పెన్నిధిగా సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నజీరుద్దీన్, జిల్లా ప్రధాన, జాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నిజాంపేట పట్టణంలో కరెంటు అంతరాయం

**నవతెలంగాణ-నిజాంపేట**



నిజాంపేట పట్టణంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు నిలిపి వేస్తున్నట్లు ఏఈ గణేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్తంభాలకు కరెంటు వైర్లు ఫిట్టింగ్ చేయడం వలన కరెంటు అంతరాయం ఏర్పడు తుందన్నారు. అందుకు పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించగలరని కోరుచున్నామన్నారు.

## విద్యార్థిని, ఉపాధ్యాయుడికి హరీశ్‌రావు సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అశ్విని.. ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన భౌతికశాస్త్రం కాంపిటీషన్ పోటీలో 125 మూలకాలను సంకేతాలతో సహా కేవలం 58 సెకండ్లలోనే చెప్పి కలాం వరల్డ్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా సిద్దిపేటలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తన క్యాంప్ ఆఫీస్‌లో విద్యార్థి అశ్విని, ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్యను సోమవారం ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. భవిష్యత్తులో అశ్విని పై చదువులకు సాయం చేస్తానని హరీశ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల సంఘ జిల్లా నాయకులు సాధత్ అలీ, నర్సింహా రెడ్డి, రాజమౌళి, రవీందర్ రెడ్డి, బ్రాహ్మాచారి, కొలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్


డీఆర్‌డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చాట్లపల్లి మరియు మునిగడప గ్రామాల్లో ఏఎంసీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఏపీయం కిరణ్ కుమార్, ఏవో వసంతరావులు కలిసి ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ.2320, అలాగే కామన్ గ్రేడ్ వడ్లకు రూ.2300ను ప్రభుత్వం అందిస్తున్న దన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో సన్న వడ్లను కూడా కొనుగోలు చేస్తారని.. సన్న వడ్లకు అదనంగా రూ.500 బోనస్‌ను కూడా ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చాట్లపల్లి మాజీ సర్పంచ్ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, ఏఈఓలు కృష్ణమూర్తి, పంచాయతీ సెక్రటరీ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నేడు లద్నూర్‌కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నేడు విచ్చేయనున్నట్టు రేబర్తి పీఏసీఎస్ చైర్మెన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వస్తున్నందున డైరెక్టర్లు, రైతులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

## కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈఓగా అన్నపూర్ణ



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ఈవోగా ఎస్.అన్నపూర్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హెూదాలో హైదరాబాదులోని చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమెకు.. కొమురవెల్లి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని దూళ్మిట్ట తహసీల్దార్ మధుసూదన్ హెచ్చరించారు. మండలంలోని కూటిగల్ వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కూటిగల్ వాగును సందర్శించగా ప్రభుత్వ అనుమతి లేకుండా నాలుగు ట్రాక్టర్లు వాగులోకి దిగినట్టు గుర్తించామన్నారు. రెండు ట్రాక్టర్లలో ఇసుక నింపి ఉండగా రెండు ఖాళీ ట్రాక్టర్లు ఉన్నాయన్నారు. మొత్తం నాలుగు ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చినట్టు చెప్పారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసమే ఇసుక తరలిస్తున్నట్టు గ్రామస్తులు తెలపడంతో ట్రాక్టర్ యజమానులను హెచ్చరించి వదిలిపెట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వివేకానంద విద్యాలయంలో బ్లూ డే వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక భారత్‌నగర్‌లోని వివేకానంద విద్యాలయంలో బ్లూ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నీలి రంగు దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ యాళ్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. నీలం రంగు ప్రశాంతత, నమ్మకం, విశ్వసనీయతతో సహా అనేక విషయాలను సూచిస్తుందన్నారు. ఇది ప్రశాంతత, స్థిరత్వం, లోతును కూడా సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లిఖిత, ఉపాధ్యాయినులు రత్నమాల, వాణిశ్రీ, దేవిక, కావేరి, భారతి, అర్షియా, అనురాధ, మానుష పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కేసీఆర్‌నగర్, గుండ్లచెరువు, నర్సాపూర్ ప్రాంతంలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడిఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని 11 కె.వి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు, పరిశ్రమల వారు, రైతులు సహకరించాలని కోరారు.

## గజ్వేల్‌పై కాంగ్రెస్ సర్కార్ కక్షసాధింపు చర్యలు



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌పైన కక్షసాధింపు చర్యలకు పాల్పడు తున్నదని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గజ్వేలలో తొలి విడుతలో ఇందిరమ్మ ఇండ్లకు అర్హత సాధించిన లబ్ధిదారుల జాబితా ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. ఇందిరమ్మ కమిటీలు వేసి వారి అభిప్రా యం కూడా తీసుకోలేదన్నారు. గజ్వేల్ అభివృద్ధికి నయా పైసా ఇవ్వక పోగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ అభివృద్ధి పనులకు ఇచ్చిన రూ.180 కోట్లు నిధులను రద్దు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్ల కాలం దగ్గరికి వస్తున్న గజ్వేల్‌లో కొత్తగా చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. మల్లన్నసాగర్ కాలనీ ప్రజల పెండింగ్ ప్యాకేజీలు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గజ్వేల్ అభివృద్ధి కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతుకు ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

కాలానికి అనుగుణంగా సంప్రదాయ పంటలు కాకుండా ఆయిల్ పామ్ అంటను సాగు చేసుకుంటే రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతారని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో సర్వే సునీత సాగుచేసిన ఆయిల్ పామ్ తోటలో గెలలను సోమవారం క్షేత్రస్థాయి లో పరిశీలించారు. కోసిన గెలలని వెంటనే నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, ఆయిల్ ఫీడ్ అధికారి విజయ్, రైతులు స్వామి బాల్ రాజు తదితరులున్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గౌరవెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దాము, గ్రామశాఖ అధ్యక్షులు చీకట్ల కిష్టయ్య ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం తొందరగా అందుతుందన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సోషల్ మీడియా బాధ్యులు పరుశరాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓగులవేణి రవి, జంగపల్లి రాజవీరు, గొల్లపెల్లి సదానందం, కొమ్ముల శ్రీనివాస్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జేపీతాండాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని జేపీతాండా గ్రామంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తాజా, మాజీ సర్పంచ్ భూక్యా బిక్షపతి నాయక్, పంచాయతి కార్యదర్శి సతీశ్‌లు, చౌకధరల దుకాణం డీలర్ లక్ష్మారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. రేషన్‌కార్డులో పేరు ఉన్న ప్రతీ ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ప్రతినెలా సరఫరా అవుతాయని డీలర్ లక్ష్మారెడ్డి తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రమ భాస్కర్, నీల ఆంజనేయులు, శంకర్, అశోక్, యాదయ్య, నర్సింలు, నరేశ్, అరవింద్, మమత, పద్మ ,స్వప్న, రేషన్ కార్డు దారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు ఈనెల 30 వరకు అవకాశం

- సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



ఎల్‌ఆర్‌ఎస్ 25 శాతం రిబేట్ అవకాశం ఈనెల 30 వరకు ప్రభుత్వం పొడిగించినందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) గరిమా అగర్వాల్‌తో కలిసి సంబంధిత అధికా రులతో సోమవారం సమావేశం నిర్వహించి.. ఎల్‌ఆర్‌ఎస్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గృహ నిర్మాణం, వేసవికాలంలో తాగునీరు సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 31 వరకు జిల్లాలో 15 నుంచి 20 శాతం వరకు మాత్రమే ఎల్‌ఆర్‌ఎస్ పేమెంట్ చేశారని, 25శాతం రిబేట్‌తో ఏప్రిల్ 30 వరకు ఎల్‌ఆర్‌ఎస్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు వారికి ప్రత్యేకంగా ఫోన్ చేయడం మరియు మెసేజ్ పంపించి అవసరమైతే స్థానిక అధికారులు వారి వద్దకు వెళ్లి ఎల్‌ఆర్‌ఎస్ పేమెంట్ చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉన్నదని అధిక సంఖ్యలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే చూడాలన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఫిజికల్ గా సర్టిఫికెట్స్‌ను త్వరగా సేకరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని వేగిరం చేయాలన్నారు. నిర్దేశిత విస్తీర్ణంలో మాత్రమే నిర్మాణాలు జరిగేలా చూడాలని, బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇండ్ల ఫోటోలను ఆన్లైన్లో పొందుపంచాలన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి త్వరగా నిర్మించేలా చూడాలన్నారు. మిగతా గ్రామాలు మున్సిపాలిటీలలో దరఖాస్తుల రీ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ వేసవి కాలంలో గ్రామాలు మరియు పట్టణాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా నిర్దేశించుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం తాగునీటి సరఫరా చేయాలని, సమస్య తలెత్తితే స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులతో సమస్యలను మీ స్థాయిలోనే పరిష్కరించాలని సమస్య మరీ పెద్దదైతే మా దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ నాగరాజమ్మ, డీపీఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, డీటీసీపీఓ వందనం, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ మండలంలోని రంగంపేట బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, ఎఫ్డిసి మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆదివారం దుర్గారెడ్డి ఇంటికెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గజ్వేల్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెండే మధు, గ్రామ నాయకులు, తదితరులున్నారు.

## కోర్టులో మెడికల్ హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-సిద్దిపేట

ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదని, ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించినట్టు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్‌పర్సన్ సాయి రమాదేవి ఆదేశాల మేరకు జిల్లా న్యాయదికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో మెడికల్ హెల్త్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు చక్కటి ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామం చేయాలన్నారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు యోగ, వాకింగ్ చేయాలన్నారు. తినే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రములో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మిలింద్ కంబ్లె, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ పి. చందన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వి.తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మంచిపేరు తెచ్చుకోవాలి

- చేర్యాల సీఐ ఎల్.శ్రీను
- కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-చేర్యాల



సత్ప్రవర్తనతో మెదిలి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని చేర్యాల సీఐ ఎల్.శ్రీను సూచించారు. చేర్యాల సర్కిల్ పరిధిలో ఉన్న కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్‌లకు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కొన్నేండ్ల నుండి దొంగతనం ఇతర కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చి హిస్టరీ షీట్స్ ఉన్న వారిని.. వారి జీవన విధానం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ.. గత కొన్నేండ్ల నుంచి ఎలాంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క షీట్స్.. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వారి యొక్క నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి షీట్స్ తొలగించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మంచి ప్రవర్తనతో జీవించాలని సూచిం చారు. కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్‌లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్‌ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదన్నారు. గొడ వలు, అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల,మద్దూరు ఎస్ఐలు నీరేష్, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు పరిశుభ్రత పాటించాలి

- గజ్వేల్ జిల్లా ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ అన్నపూర్ణ

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని గజ్వేల్ జిల్లా ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్ని కోట్లు డబ్బులు ఉన్నా మంచి ఆరోగ్యం లేకుండా వృథా అని అన్నారు. మంచి ఆరోగ్యకరమైన జీవితంతో పాటు ప్రారంభమై భవిష్యత్ ఆశాజనకంగా ఉండాలన్నారు. శారీరకంగా సాంఘికంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. జీవితంలో దినచర్య క్రియాశీలకమైందని ప్రతీ వ్యక్తి గుర్తించాలన్నారు. కలుషితమైన ఆహారం, నీరు, గాలి ఆరోగ్యానికి ముప్పు అని అన్నారు. ప్రజలకు ఆసుపత్రిలో తాము ఎప్పుడు అందుబా టులో ఉంటామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడమే తమ లక్ష్యమన్నారు. ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసే ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. వాతావరణానికి చేర్పులను ప్రజలు గమనించి శుభ్రంగా ఉండాలన్నారు. వైరల్ ఇన్‌ఫెక్షన్ బ్యాక్టీరి యా ఇన్‌ఫెక్షన్లు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆశా వర్కర్స్ ఏఎ న్ఎంలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ స్వరూప రాణి, ఆర్ఎంఓ డాక్టర్లు రాము, నవ్యరావు, తర్జని, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట



ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సిద్దిపేట డివిజన్ నాయకుడు కొంపెల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ధర్నాచౌక్‌లో నిర్వహించబోయే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిద్దిపేటలో గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ సిద్దిపేట డివిజన్ నాయకుడు విజయ్ కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. దేశంలోని మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తూ నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నదని మండిపడ్డారు. అడవుల్లో ఉన్న సహజ ఖనిజ సంపదను బీజేపీ ప్రభుత్వం బడా, కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ఆదివాసులను హతమారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతున్నదన్నారు. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారి పై నక్సలైట్లనే ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని పోలీసు బేస్ క్యాంపుల్లో బందీలుగా నిర్భందిస్తున్నదన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి బీజేపీకి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పాల్పడుతున్నాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలు జల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తు న్నారని.. వారు చేస్తున్న పోరాటానికి దేశ ప్రజలు సంఘీ భావం తెలపాలని కోరారు. రేపు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ధర్నా నిర్వహిస్తున్నట్టు ప్రజాస్వామిక వాదులంతా ఈ ధర్నాలో పాల్గొని ఆదివాసులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గరాములు, న్యాయవాది కల్లెపల్లి ప్రశాంత్ కుమార్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కేఎస్.అనిల్, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్నసాగర్ ముంపు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడిన వేతనాలు వెంటనే ఇవ్వాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికుల ఖాతాలను మూసివేయడంతో గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దాంతో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. మల్లన్న సాగర్‌లో సర్వం కోల్పోయి గజ్వేల్ పట్టణంలో ఆర్అండ్ ఆర్ కాలనీలో నివసిస్తున్న కార్మికులకు నిత్యవసర వస్తువుల ధర లు విపరీతంగా పెరగడం వలన కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. కార్మికుల ఖాతాలు ఓపెన్ చేసి గత నాలుగు నెలలుగా బకాయిపోయిన వేత నాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కొమ్ముస్వామి పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు



జాతీయ ఉపాధి హామీ చట్టంలో భాగంగా జేపీతాండా లచ్చలయ్య చెరువులో పూడికతీత పనులను తాజా, మాజీ సర్పంచ్ భూక్యా బిక్షపతి నాయక్, పంచాయతీ కార్యదర్శి సతీశ్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూడికతీత వల్ల చెరువు లోతు అయి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుందన్నారు. చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా పంటలకు సేంద్రియ పద్ధతిలో ఎరువు లభిస్తుందన్నారు. చెరువు పూడికతీత వల్ల వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణం డీలర్ లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రమ భాస్కర్, నీల ఆంజనేయులు, శంకర్, అశోక్, యాదయ్య, నర్సింలు, నరేశ్, అరవింద్, మమ త ,పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

నవతెలంగాణ-సిద్దిపేట




షెడ్యూల్డ్ కులాల విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేలా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తున్నదని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములుతో కలిసి మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామన్నారు. ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నివర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు 10లోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886, 9866362177, 9553681116 నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యుల రామస్వామి, సత్యకృష్ణ చంద్రం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టాభిషేకం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని గణేష్‌నగర్ హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యా ణ స్వామి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహెూ త్సవాలు మూడ్రోజులపాటు కొనసాగగా.. సోమవారం పట్టాభిషేకంతో పాటు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వెంకటరమణ తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు వీరబత్తిని సత్యనారాయణ, తిప్పరాజు మధుసూదన్, కొల్ల బాల్‌రెడ్డి, చంద్రమౌళి, లక్ష్మీ పతి, సద్ది రాజశేఖర్‌రెడ్డి, సామల శ్రీకాంత్, మహిళా గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసమే జై బాపు.. జై భీమ్.. జైసంవిధాన్



నవతెలంగాణ-గజ్వేల్

రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జైబాపు.. జై భీమ్.. జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని ఐదు, ఆరు, 18 వార్డుల్లో సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏఎంసీ చైర్మెన్ ఒంటేరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుడి పేరుతో బీజేపీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తివేయాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. అందరికీ సమాన హక్కుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని.. మార్చాలని బీజేపీ కుట్రలు చేస్తున్నదన్నారు. ఆ ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలందరూ ఏకమై పోరాటం చేయాలన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా న్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ మార్టులో అధికారుల తనిఖీ

-నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



ఎస్ఆర్ఆర్ మార్టులో నవతెలంగాణ దినపత్రిక వార్తకు స్పందించి జిల్లా అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల 'ఇడ్లీ రవ్వలో పురుగులు' అనే శీరిషకతో వార్త నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైంది. దానికి స్పందించిన జిల్లా అధికారులు జిల్లా ఆహార భద్రత అధికారి శిరీష ఆధ్వర్యంలో సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో ఎస్ఆర్ఆర్ మార్ట్‌లో తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో కాలం చెల్లిన వస్తువులు, పురుగులతో కూడిన ఇడ్లీ రవ్వ, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని రికార్డులు పరిశీలించి నమూనాలు సేకరించారు. మార్టులో కాలం చెల్లిన గోధుమపిండి, మినపప్పు, కందిపప్పు బస్తాలు బస్తాలుగా ఉన్నాయని తేలింది. నాణ్యత రహిత వస్తువులు, ఆహార పదార్థలు, ఆహార దినుసులు ఉన్నాయన్నారు. ఈ విషయమై జిల్లా డీఓ అమృతశ్రీ వివరణ అడుగగా..మార్ట్ నుంచి కొన్ని రకాల వస్తువులను ల్యాబ్‌కు తీసుకొచ్చామని వచ్చిన రిపోర్ట్ ప్రకారం మార్ట్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సోమవారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల, ఇతర అర్జిలు మొత్తం 54 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలి

- జీఓ నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- ఒకే పద్ధతి కేటగిరీలను కొనసాగించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

పంచాయతీ కార్మికులకు వేతనాలను పెంచి గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం ఏప్రిల్19 తరువాత ఎప్పుడైనా సమ్మెకు వెళతామని సమ్మె నోటీస్ కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ సీఐటీయూ అనేక ఆందోళన-పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బకాయి వేతనాల చెల్లించేందుకు రూ.149 కోట్లను కేటాయించిందన్నారు. ఈ మొత్తాన్ని కార్మికుల బకాయి వేతనాలకు మాత్రమే ఖర్చు చేయాలని, ఏ ఇతర ఖర్చులకు మళ్ళించరాదన్నారు. ఎస్టిఓలలో చెక్కులను జమ చేయగా మూడు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నిధులకు మోక్షం కలగడం లేదన్నారు .ప్రభుత్వం బకాయి వేతనాలకు నిధులు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో నోటికాడి ముద్దను లాక్కున్నట్లుగా చేస్తుందన్నారు. ట్రెజరీలో వేసిన చెక్కులకు ఆర్థిక శాఖ డబ్బును కేటాయించకుండా నిలిపివేయడంతో తొమ్మిది నెలలుగా వేతనాలు రాక కుటుంబాల పోషణ భారమై అప్పులపాలై పస్తులుంటూ పంచాయతీ కార్మికులు పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

అనేక ఆందోళన- పోరాటాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో వేతనాలు చెల్లిస్తామని సీఎం ప్రకటించారన్నారు. సీఎం ప్రకటన పంచాయతీ కార్మికుల కుటుంబాలలో ఆనందోత్సవాన్ని నింపింది తప్ప అమలుకు నోచుకోవడంయ లేదన్నారు. ఆదాయాలున్న పంచాయితీలు కూడా కార్మికులకు జీతాలు ఇవ్వకుండా నిలిపివేశారన్నారు. వేతనాలు అందక పంచాయితీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రెజరీలలో నిలిచిపోయిన కార్మికుల బకాయి వేతనాలకు నిధులు తక్షణమే విడుదల చేయించాలన్నారు. సీఎం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్నిరకాల పనులను ఒకే కేటగిరీగా పరిగణిస్తూ జీఓ నెం.51ని తీసుకొచ్చి కేటగిరీలన్నింటినీ రద్దు చేస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మల్టీపర్పస్ వర్కర్ అనే పేరుతో అన్నిరకాల పనులు చేయాలని ఒత్తిడి చేయడంతో ఇతర పనుల పైన నైపుణ్యత, అవగాహన లేక పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారన్నారు. మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని కేటగిరీలను కొనసాగిస్తూ జీఓ నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయితీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు తదితర అంశాలపై కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికిమహేష్, జిల్లా నాయకులు బాకీ యాదగిరి, రాజమౌళి, కనకయ్య, బాలనర్సావ్వ, అండాలు వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## జీటీ మృతి రక్షణ రంగానికి తీరని లోటు

-కార్మికుల హక్కుల కోసం ఆయన కృషి మరువ లేనిది

-జీటీ గోపాలరావ్ మృతికి సీఐటీయూ సంతాపం



నవతెలంగాణ-సంగారెడ్డి

కామ్రేడ్ జీటీ గోపాలరావు మృతికి సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్ నాదరుగుల్‌లోని వారి ఇంటి వద్ద జీటీ గోపాల్‌రావ్ భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్చలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేష్, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొని నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అహర్నిశలు రక్షణ రంగ కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. రక్షణ రంగంలో ఎన్నో పోరాటాలు చేసిన జీటీ గోపాలరావు యువతకు, కార్మికులకు ఆదర్శం అన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ఓఎఫ్‌సీఈయూలో యూనియన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. సుదూర ప్రాంతం నుంచి తన స్కూటర్‌పై తిరుగుతూ కార్మికులను చైతన్యవంతం చేస్తూ రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. చివరి దశలో క్యాన్సర్ మహమ్మారి బారిన పడినప్పటికీ కార్మికుల కోసం తపన పడ్డారని అన్నారు. చివరి దశలో మాట్లాడలేని పరిస్థితిలో.. కూడా మాటలు రాకుండా తన చేతి రాత ద్వారా కార్మికులకు మెసేజ్ ఇస్తూ తనవంతు ప్రయత్నం చేసిన కామ్రేడ్ జీటీ గోపాల్‌రావుకి విప్లవజోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ యూనియన్ నాయకులు మల్లేశం, రమేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ -నంగునూరు



(ఫైల్)

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే పంగ మల్లయ్య సోమవారం గుండెపోటుతో మరణించారు. మండలంలోని పాలమాకుల గ్రామానికి చెందిన పంగ మల్లయ్య వీఆర్ఏగా పని చేస్తూ ఇటీవల జూనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందాడు. సోమవారం ఉదయం పాలమాకులలోని తన ఇంటి నుంచి కలెక్టరేట్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఆకస్మాత్తుగా చాతి నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరక ముందే చనిపోయాడు. పంగ మల్లయ్య మరణంతో పాలమాకుల గ్రామంలో విషాదం నెలకొంది. మల్లయ్య ఆకస్మిక మరణంతో అతని భార్య గీత, ఇద్దరు కుమారులు మితిలేష (9), విద్యా దీప్ (8) రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి. మల్లయ్య అంత్యక్రియల నిమిత్తం కలెక్టరేట్‌కు చెందిన అధికారులు రూ.20 వేలు అందించారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

నవతెలంగాణ-మద్దూరు



: భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని జైబాపు... జై భీమ్. జై సంవి ధాన్ మద్దూరు మండల కన్వీనర్ ఆలేటి సిద్ధిరాములు అన్నా రు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం ఆధ్వ ర్యంలో మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్ గ్రామాల్లో జైబాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి.. ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఒంటెద్దు పోకడలతో రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రం లో అధికారంలో ఉంటే ప్రజలు క్షేమంగా ఉంటా రన్నారు. రాజ్యాంగాన్ని మారిస్తే దేశ ప్రజలు ఊరుకోరని గ్రామీణ స్థాయి నుండి బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మనోహర్, మండల ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్మికులకు కనీసవేతనం రూ.18 వేలు ఇవ్వాలి

**10వ తేదిన ఎంసిహెచ్ ముందు ఆశా కార్మికుల ధర్నా**

**ఆశా యూనియన్ జిల్లా 13వ మహాసభ తీర్మానం**

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆశా కార్మికులకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని కేవలం కిషన్ భవన్‌లో సోమవారం ఆశ వర్కర్స్ యూనియన్ 13వ మెదక్ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహాసభలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





ఈ సందర్భంగా ఏ మల్లేశం మాట్లాడుతూ ఆశా వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజలకు గర్భిణీలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలకు సేవలు అందిస్తున్నారన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ సేవలను గుర్తించకుండా పారితోషకాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఆశా వ్యవస్థ వచ్చినప్పటి నుంచి శిశు మరణాలు తగ్గాయన్నారు. పల్లెలలో వ్యాధుల నివారణకు తీసుకునే చర్యలలో ఆశాలు కీలకపాత్ర పోషించారన్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకమందు ఆశలకు ఫిక్స్ వేతనం చేస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మర్చిపోయాంన్నారు ఇప్పటికైనా ఆశాల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు గత ప్రభుత్వం హయాంలో 107 రోజుల సమ్మె చేసి పారితోషకాలు పెంచుకొని, తమ ఐక్యతను ప్రభుత్వానికి రుచి చూపించారన్నారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే మరోసారి దీర్ఘకాలిక ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ఆశాల కష్టాన్ని గుర్తించకపోవడం దుర్మార్గం**

**సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ**

ప్రభుత్వం ఆశాల కష్టాన్ని గుర్తించకపోవడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు తల్లులు, పిల్లలు, గర్భిణీల కోసం నిరంతరం పని చేస్తూ వారి ఆరోగ్య విషయంలో కీలకపాత్ర పోషించారన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారన్నారు. గ్రామస్థాయి చిన్న డాక్టరే ఎవరంటే ఆశ వర్కర్లే అని ఆమె కొనియాడారు. ఆశా వర్కర్లు తమ కుటుంబాలను ఆసుపత్రులలో గర్భిణీలకు సేవలను అందిస్తున్నారన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోవడం ధారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారించాలని కోరారు.

**10న ఎంసీహెచ్ ఎదుట ధర్నా**

ఆశల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన మెదక్ జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించాలని మహాసభ తీర్మానించింది. 10వ తేదిన జిల్లాలోని పీహెచ్సీల ఆశా వర్కర్లు అందరూ తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానించారు.

ఈ మహాసభలో రాణి, పుష్ప, పెంటమ్మ రేణుక స్వప్న, వసంత, భాగ్యమ్మ గోపమ్మ, అనసూయ, గంగ, శివలీల, దుర్గ, దివ్య, వెంకట్ లక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట



రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని పిఎసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్ "ఏ"రకం కు ధర రూ.2320 లుగాను, సాధారణ రకంకు రూ.2300గాను నిర్ణయించారన్నారు. అదనంగా సన్న రకం ధాన్యంకు రూ.500 లు చెల్లించటం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అమృత సేన రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటయ్య, సూపర్ వైజర్ సురేష్, సంఘ సీఈవో, సిబ్బంది, రైతులు, హమాలిలు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్

నవతెలంగాణ-ములుగు



గంజాయి అమ్ముతూ, సేవిస్తున్న ఐదుగురు యువకులను ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆదివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కర్కపట్లకు చెందిన ముగ్గురు యువకులు సారా నవీన్, సారా అశోక్, సారా సుధాకర్, జలాల్ పూర్‌కు చెందిన కేతావత్ సంజయ్, అహ్మద్ గూడకు చెందిన కార్తిక్ కొట్యాలలో గంజాయి విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద 920 గ్రాముల గంజాయి, రూ.33వేల నగదు, 2 బైకులు, 4 ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందని ములుగు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు.

# కేతకీ ఆలయ నూతన పాలకవర్గం ఎన్నిక

- యాదాద్రి తరహా కేతకి ఆలయం అభివృద్ధికి కృషి
- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని మరో యాదాద్రి తరహా ఆలయంగా నూతన పాలకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన ఆలయ నూతన ధర్మకర్తల ఎన్నిక ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారన్నారు. కావున ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసి దీన్ని ఒక ఛాలెంజ్గా తీసుకుని నూతన పాలకవర్గం ముందుకు సాగాలన్నారు. అందుకు ప్రభుత్వ సహకారం తీసుకొని ముందుకు వెళ్దాం అన్నారు. అంతే కాకుండా ఎండోమెంట్ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతరం చైర్మెన్, ధర్మకర్తలకు శాలువాతో సన్మానించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో 11 మంది సభ్యులతో ఉమ్మడి మెదక్ జిల్లా ఎండోమెంట్ సూపరిండెంట్ యువరాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అంజయ్య, మాజీ మంత్రి చంద్రశేఖర్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు హనుమంతరావు పాటిల్, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.పల్వన్ కుమార్ వైద్యులకు సూచించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.పల్వన్ కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ, శిశు మరణాలు సంభవించకుండా వ్యాధి నిరోక టీకాలు సమయానికి అందించాలన్నారు. గర్భం దాల్చిన దగ్గర నుండి సుఖ ప్రసవం అయ్యేంతవరకు, ప్రసవంతరం సంభవించే ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అందుకనుగుణంగా ప్రసవానంతరం 42 రోజుల వరకు తల్లి బిడ్డలకు ఆరోగ్య సేవలు అందించాలని తద్వారా మాతృ, శిశు మరణాలను తగ్గించవచ్చని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యక్ష శ్రద్ధ వహించి వారిని కాపాడాలని ఆదేశించారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు, ఆహారము, గాలి, వెలుతురు, నీడ ఉండాలన్నారు. మానసికంగా, శారీరకంగా ఎటువంటి అంగవైకల్యం, ఎటువంటి భయం లేకుండా, ఎటువంటి వ్యాధులు లేకుండా ఉండడాన్ని ఆరోగ్యంగా ఉండడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రేవతి, శ్రీనివాస్, ఆనంద్, శ్రీకళ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ కార్యక్రమం

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రాథమికొన్నత పాఠశాలల్లో ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. విద్యార్థుల మధ్య భాంధవ్యం, ఉపాధ్యాయుల మధ్య, విద్యార్థి, నూతన ఉపాధ్యాయుల మధ్య మంచి సంభం దం అను లక్ష్యంతో ఎంపిక కాబడిన పాఠశాలలు అంగడి కిష్టాపూర్, పాతూర్, పాములపర్తి, శివార్ వేంకటాపూర్, ఎర్రవల్లి, మార్కుక్, కర్కపట్ల, దామార కుంట, వరదరాజ్‌పూర్, చేబర్తి పాఠశాలలను విద్యార్థులు సందర్శించారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థులు మొదటగా ప్రార్థన విధానం, గ్రంథాలయం నిర్వహించడం, సైన్స్ ల్యాబ్‌లో ప్రతీ అంశం క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకోవడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్‌ల పై అవగా హన కల్పించారు. ప్రతి హైస్కూల్ పాఠశాలలో డిజిటల్ విద్య ద్వారా పాఠాలు వినిపించడం ద్వారా ఉన్నత పాఠశాల విద్య పై మక్కువ కలగే విధంగా చేశారు. ఉన్నత పాఠశాల ల పరి సరాలు, వసతులు చూసి, పిల్లలు ప్రభుత్వ బడిలో విద్య ను అభ్యాసిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామారకుంట లోను, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మహాత్ముడిని చంపిన గాడ్సే వారసులు బీజేపీ నేతలు

నవతెలంగాణ-వర్గల్



పూజ్య మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులు బిజెపి నేతలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. జైబాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్‌లో భాగంగా సోమవారం వర్గల్‌లో పాదయాత్ర చేపట్టి ప్రజలను చైతన్యం చేసిన సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగారిగారి ప్రీతంతో కలిసి ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ.. ప్రజల సొమ్మును కార్పొరేంట్ గద్దెలకు కట్టబెడుతున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఆరెస్సెస్ పత్రిక ఆర్గనైజర్‌లో రాజ్యాంగంపై అవమానకర రీతిలో ప్రచురించడం సిగ్గుచేటన్నారు. ఆర్గనైజర్ పత్రికలో రాజ్యాంగం 'భారతీయం కాదు' అని ప్రచురించడం దురదృష్టకరం కాగా, దేశం గర్వించదగ్గ మేధావులు పూజ్య మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారసత్వంపై ప్రతినిత్యం బీజేపీ దాడి చేస్తోందన్నారు. అలాగే కరెన్సీ నోట్లపై 'గాంధీ' చిత్రాన్ని తొలగించేందుకు కూడా బీజేపీ వెనుకాడని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించడం మోడీకి ఆనవాయితీగా మారిందన్నా రు. మహిళల హక్కులపై అంబేద్కర్ మాట్లాడగా.. ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఘన చరిత్ర ఆరెస్సెస్‌దన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నేతలు ఎక్కడ దాక్కున్నారని విమర్శించారు. కార్పొరే ట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న బీజేపీ సర్కార్ నిరుద్యోగ సమ స్యను సైతం నిర్మూలించ లేకపోయిందనివివరించారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మ న్ నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మెన్ ఆంక్షా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఐకమత్యంగా పోరాడుదాం

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు అంక్షారెడ్డి**

నవతెలంగాణ-మర్కుక్



దేశంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణకు కుట్ర జరుగుతున్న నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం మండలంలో పాములపర్తి పాతూరు గ్రామాలలో జై బాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హజరై పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కులమతాలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దూరదృష్టితో హక్కులు, చట్టాలను రాజ్యాంగం ద్వార సంక్రమించేలా చేస్తే ప్రస్తుతం రాజ్యాధికారం అనుభవిస్తున్న అగ్ర కులాల నాయకత్వం దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరి సంక్షేమం కోరి చట్టాలు రూపొందించిన అంబెద్కర్ పేరు లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందన్నారు. రాజ్యాంగం సవరణపై జరుగుతున్న కుట్రలను గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సామాజిక సమ న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, నాయకులు తిర్మల్ రెడ్డి, కొండపోశమ్మ మాజీ చైర్మెన్ బత్తుల మల్లేశ్ యాదవ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మొండి బిక్షపతి, గోవర్ధన్ రెడ్డి, పత్తి నర్సింలు యాదవ్, గుండా శంకర్ గుప్తా, క్రాంతి కుమార్, కృష్ణ, ఆనంద్, అనిల్, అరవింద్, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులున్నారు.

## మంకాల నవీన్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రముఖ సేవా తత్పరులు డాక్టర్ మంకాల నవీన్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య భవనంలో గల గోశాలలో ఆవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగా యలు అందించారు. శుభోదయ విద్యాలయం వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. పట్టణ శివారులో గల మన స్ఫూర్తి ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో అన్నం కుక్కర్ అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పరిపాలన ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మాంకాల నాగరాణిలు మాట్లాడుతూ.. డా. మాంకాల నవీన్ కుమార్ కుల సంఘం, వాసవి క్లబ్స్, అలయన్స్ క్లబ్స్‌లో సంఘం బాధ్యతలు నిర్వర్తిస్తూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నేతి వేణు కుమార్, మూడు క్లబ్బుల పిఎస్టీలు మురంశెట్టి కుమార్, చిగుళ్ళపల్లి మంజుల, ఎర్రం శివశంకర్, సత్యనారాయణ, సంతోష్ కుమార్, సుప్రియ, నిశ్చిత్, భార్గవి, శ్రీనివాస్, కేదారినాథ్, శ్రీనివాస్, కాశీనాథ్, మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల రథోత్సవం

నవతెలంగాణ-రాయపోల్



శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని రాయపోల్ మండల కేంద్రంతో పాటు వడ్డేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి రాయపోల్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో ప్రధాన వీధుల గుండా స్వామివారి ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం ఏడు గంటలకు సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వడ్డే పల్లి గ్రామంలో ఉదయం గ్రామం ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. సాయంత్రం పోచమ్మ అమ్మవారికి గ్రామప్రజలందరూ బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి మొక్కులు చెల్లించుకుని అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత తెలిపారు. మండలంలోని వీరన్నపేట గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అదేవిధంగా చుంచనకోట,ముస్త్యాల,వేచరేణి, తాడూరు, చిట్యాల, నాగపురి, పెద్దరాజుపేట, శభాష్ గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాలకు సంబంధించిన వివో అధ్యక్షురాలు, సీసీలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఏపీఎం ప్రకాశం తెలిపారు.

## కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి సోమవారం మెట్టయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు తాజా మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, ఆదిమూలం నారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు

## రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అన్ని రకాల వాహనాల పత్రాలను పరిశీలించారు. వర్తక వాణిజ్య షాపుల్లో సైతం తనిఖీలు చేపట్టారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి అసీఫ్, వివిధ మండలాల సీఐలు, ఎస్సైలు, ఎఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, పోలీసులు ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగు తున్నాయి.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొమురవెల్లి



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో మహాసభల వాల్ పోస్టర్‌ను సోమవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు అభ్యుదయ ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మం నగరంలో ఏప్రిల్ 25, 26, 27, తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలిసారి ఖమ్మం నగరం ఈ సభలకు వేదిక కాబోతుందన్నారు. ఈ సభలకు పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లెనిన్ రాజ్, నాయకులు సంజు, భరత్, చరణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఇస్రో యువిక-2025కు జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు




నవతెలంగాణ-సిద్దిపేట

ఇస్రో వారి ప్రతిష్టాత్మక కార్యక్రమంయువికా-2025లో రాష్ట్ర విద్యార్థులు తమ సత్తా చాటారని.. అందులో సిద్దిపేట జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా 12 మంది 9వ తరగతి విద్యార్థులు ఎంపికై, జాతీయ స్థాయిలో శభాష్ అనిపించారన్నారు. యువికా ప్రారంభమైన 2019 నుండి ఇప్పటి వరకు రాష్ట్రం నుండి ప్రతీయేడు 3 నుంచి 5గురు విద్యార్థులు ఎంపికయ్యేవారన్నారు. కాగా ఈసారి ఎస్‌సిఈఆర్‌టి ప్రోత్సాహం, జిల్లా సైన్స్ అధికారుల కృషి వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడమే గాకుండా, రాష్ట్రం నుండి ఎక్కువ విద్యార్థులు ఎన్నికయ్యారన్నారు. మే-2025లో దేశంలోని 7 పరిశోధక కేంద్రాల్లో ఇస్రో 2 వారాలపాటు అంతరిక్ష అనువర్తనాల పైన నిర్వహించే ఆవాస శిక్షణా కార్యక్రమాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా నుంచి లచ్చపేట ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మేడబోయిన హర్షవర్ధన్, గుంటి కౌశిక్, బండారి సుశాంత్ యువికాకు ఎంపికయ్యారన్నారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ప్రిన్సిపల్ బుచ్చిబాబులు అభినందనలు తెలిపారు.

## హైమాస్ లైట్స్ ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామ రామాలయం వద్ద హైమాస్ లైట్స్‌ను మాజీ ఎంపీటీసీ తూటి సుజాత బాపురెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఎంపీ నిధుల నుండి లక్షరూపాయలను హైమాస్ లైట్స్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆవుల మహేందర్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, తూటి బాపురెడ్డి, ఎదులపురం రాజుచారి, తిమ్మాపురం శ్రీనివాస్, దండబోయిన రాజయ్య, వీరయ్య, కొండల్ రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్, సంపత్ తదితరులున్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య




నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలోని గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన సోమవారం అకస్మాత్తుగా సందర్శించారు. నిరుద్యోగులకు, పాఠకులకు గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 పరీక్షలో నలుగురు అభ్యర్థులు ఎంపికయ్యారన్నారు. నేటి సెల్ ఫోన్ యుగంలో పిల్లలు సెల్ ఫోన్‌లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పుస్తక పఠనం అలవర్చాలన్నారు. నారాయణఖేడ్‌లో రూ.60 లక్షలు, రాయికోడ్‌లో రూ.50 లక్షలతో శాశ్వత గ్రంథాలయ భవనాల నిర్మించేందుకు ఇప్పటికే టెండర్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. జహీరాబాద్‌లో గ్రంథాలయ నిర్మాణానికి అడ్వాన్స్‌గా 50 లక్షలు కేటాయించడం జరిగిందని కొంత ల్యాండ్ డిస్పుట్ వల్ల పనులు ఆగాయని పేర్కొన్నారు.

## రింగ్ రోడ్డు పూర్తి కాకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యం

నవతెలంగాణ-గజ్వేల్



గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టు రింగురోడ్డు పూర్తి కాకుండా పోయిందని కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు. గజ్వేల్ ప్రజలను గత ప్రభుత్వం పెద్దలు మర్చిపోయారన్నారు. అయినా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పెండింగ్ పనులు అనేకం ఉన్నాయని, వాటికి గత ప్రభుత్వమే నిర్లక్ష్యమే కారణమన్నారు. రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీ, రేడియల్ రోడ్లు, మున్సిపల్ లో 70 శాతం వరకు రోడ్లు పూర్తికాక పోవడం బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. నిధులు వచ్చినా వాటిని ఇతర నియోజకవర్గాలకు మళ్లించినట్లు ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసినా ఆ నిధులను గజ్వేల్‌లో ఖర్చు పెట్టలేదన్నారు. నిధులు తీసుకురావడానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్

నవతెలంగాణ-నంగునూరు

ప్రజాస్వామ్య రక్షణే జైబాపు.. జై భీమ్.. జై సంవిధాన్ లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. నంగునూరు మండలం ముండ్రాయి, రాజగోపాల్‌పేట గ్రామాల్లో కార్యక్రమ ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్‌ల పర్యవేక్షణలో సోమవారం పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ అనగదొక్కాలని చూస్తున్నదన్నారు. అమిత్ షా అంబెద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్,ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ముస్త్యాల యాదగిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజాజోద్దీన్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్

నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని అక్కన్నపేట మండల ంలోని బొడిగపల్లి, గౌరవెల్లి కొత్తకాలనీ, గౌరవెల్లి, గుబ్బడి, జనగామ గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలను పట్టుకొని రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడమ్ లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ప్రోగ్రాం ఇన్చార్జ్ మహేందర్ హాజరయ్యారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగ ప్రతిఫలాలు పొందుతూ కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని కాలరాయాలని చూస్తున్నాయ న్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ రాజ్యాంగాన్ని పూర్తిగా తీసేయాలని ప్రయత్నాలు చేస్తోందన్నారు. రాజ్యాంగం స్థాన ంలో మనువాదాన్ని తీసుకువచ్చి ప్రజల మధ్య మత కల్లోలాలు సృష్టించాలని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. మనకు ఎన్నో హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, రాజిరెడ్డి, జనగామ గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాము లు, గంపల శ్రీను, గౌరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చీకట్ల కిష్టయ్య, గుబ్బడి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొత్త కాలనీ గ్రామశాఖఅధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదు

నవతెలంగాణ-చేర్యాల

కేంద్రంలో పాలించే నేతలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదని చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జైబాపు.. జై భీమ్.. జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగం గా మండల పరిధిలోని ముస్త్యాల, వీరన్నపేట, చుంచన నకోట గ్రామాల్లో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. వీరన్నపేట గ్రామంలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామా ధ్యక్షులు సూర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంజ మల్లేశం మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగం అండగా ఉంటుందన్నారు. అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, మండల కోఆర్డినేటర్ మేడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డు పనులకు మహర్దశ

- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ జోగినాథ్
- 100 ఫీట్‌ల వెడల్పుతో రోడ్డు
- ప్రధానమంత్రి గతి శక్తి యోజన కింద రోడ్డు పనులు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

అల్లాదుర్గం నుంచి మెటల్ కుంట రోడ్డు పనులకు త్వరలో మహర్దశ రాబోతుందని జోగిపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ జోగినాథ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిమ్నపూర్ గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ మంత్రి కిషన్ రెడ్డి, సిద్దిపేట ఎంపీ రఘునందన్‌రావు, మాజీ ఎంపీ బీబీ పటేల్ ఆధ్వర్యంలో రాజేష్, బసవరాజ్, రవిశంకర్, రమేష్‌లతో కాలిసి జాతీయ రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి ప్రస్తుతం ఉన్న రోడ్డును సరిచేసి 100 ఫిట్లవెడల్పుతో రోడ్డు పనులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. దానికి స్పందించి మంత్రి కార్యాలయం నుంచి త్వరలో మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని లేఖ వచ్చిందని తెలిపారు. ప్రధానమంత్రి గతి శక్తి యోజన కింద ఈ రోడ్డు పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు చేసినట్లు మంత్రి నితిన్ గడ్కారీ తెలియజేశారని తెలిపారు. 80 కిలోమీటర్ల రోడ్డు పనులకు సుమారు రూ.500 కోట్లతో ఖర్చు అవుతుందని తెలిపారు. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ ప్రతిపాదించిన ఈ రోడ్డు కరీంనగర్, సిద్దిపేట,మెదక్ ,బొడ్మెడ్ పల్లి అల్లాదుర్గం, మెటల్‌కుంట రోడ్లను కలుపుతుందని అన్నారు. జహీరాబాద్ నుంచి ప్రారంభమైయే ముంబై హైవేకు లింక్ చేయడం జరుగుతుందన్నారు. మెటల్ కుంటకు వెళ్ళిన తర్వాత బీదర్ జహీరాబాద్ వెళుతుందన్నారు. ఈ రోడ్డు వేయడం వలన మూడు జాతీయ రహదారులను కలపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్, సందీప్ గౌడ్ మాణిక్,రాము,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాజ గోపాల్ పేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నంగునూరు



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో సోమవారం రాజగోపాల్ పేట గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభీ హాస్పిటల్ పీఆర్ఓ పరుశరాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్న కంటి శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే హాస్పిటల్‌లో గల వైద్య సేవలను వివరించారు. ఈ కంటి శిబిరంలో గ్రామ ప్రజలు సుమారు 230 పైచిలుకు ప్రజలు వైద్యసేవలు పొందారన్నారు. కంటి పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, గ్రామ నాయకులు, సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వరరావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, మార్కెటింగ్ బృందం పాల్గొన్నారు.

## గజ్వేల్ సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ కార్డు సేవలు ప్రారంభం

నవతెలంగాణ-గజ్వేల్



మెదక్ పోస్టల్ డివిజన్‌లో మెదక్, సిద్దిపేట హెడ్ పోస్ట్ ఆఫీస్‌లతోపాటు గజ్వేల్, తూప్రాన్ సబ్ పోస్ట్ ఆఫీస్‌లలో ఆధార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా ఆధార్ కార్డు తీసుకోవడంతో పాటు పాత ఆధార్ కార్డులలో ఫోటో మార్పిడి అడ్రస్ మార్పిడితో సహా ఐదేళ్ల దాటిన పిల్లల ఆధార్ కార్డు అప్డేట్ సేవలతో పాటు ఇతర ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయని గజ్వేల్ సబ్ డివిజన్ కార్యాలయ అధికారి సందీప్ కులకర్ణి తెలిపారు. మెదక్ పోస్టల్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ప్రైవేటు ఆధార్ సేవలు తప్ప పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు ఉండేవి కావన్నారు. పోస్ట్ ఆఫీస్‌లలో ఆధార్ కార్డు కు సంబంధించిన అన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆధార్ సేవలను మెదక్ సిద్దిపేట జిల్లాల వ్యాప్తంగా నాలుగు పోస్ట్ ఆఫీస్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మెదక్ డివిజన్ కార్యాలయ అధికారులతో పాటు సందీప్ కులకర్ణికి లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ బండారు రామ్మోహన రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ల ఎన్నిక

నవతెలంగాణ-కొమురవెల్లి





మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్లు ఎన్నికయ్యారు. ఏప్రిల్ 14 న జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలో ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించడానికి మండల కన్వీనర్‌గా యన్ స్వప్న రెడ్డి, మండల కో కన్వీనర్‌గా కొంతం రాజులు నియామకమయ్యారని బీజేపీ మండల అధ్యక్షులు బూర్గోజు నాగరాజు తెలిపారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో రెండుసార్లు వీచిన వడగళ్ల వర్షాల వల్ల అధికారుల లెక్కల ప్రకారం బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వర్షంతో చాలామంది నష్టపోయారన్నారు. అయినా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు నష్టపోయిన పంటలను పరిశీలించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, హైదర్ ఇగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

అల్లునిపై అనుమానంతో ఫిర్యాదు


నవతెలంగాణ-నార్సింగి



కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి మండలం బండ పోచంపల్లి గ్రామానికి చెందిన తుపాకుల విఠల్‌కు ఇద్దరు కూతుర్లు ఉండగా, పెద్ద కూతురు అయిన మౌనిక (30) కు నార్సింగి మండలం వల్లూరు గ్రామానికి చెందిన తన అక్క లక్ష్మి కొడుకు అయిన దొడ్ల సురేష్ కు ఇచ్చి గత తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వారికి ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు ఉన్నారు. తుపాకుల విఠల్ రెండు నెలల క్రితం తన చిన్న కూతురు లావణ్య కు వివాహం చేసి ఐదు తులాల బంగారంతో పాటు ఎకరా పొలం కానుకగా ఇచ్చాడు. అప్పటి నుంచి పెద్ద కూతురు మౌనిక పెద్ద అల్లుడు సురేష్ మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. దానికి తోడు మౌనిక ఐ.టీ.సీ కంపెనీ లో ఉద్యోగం చేస్తుండడం తో ముగ్గురు పిల్లలు ఉండగా అంత దూరం ఉద్యోగం ఎందుకు, ఇక్కడే ఏదైనా పని చేసుకుంటూ పిల్లలను చూసుకోమని భర్త చెప్పాడు. దీంతో మనస్తాపం చెందిన మౌనిక 7వ తేదీ సోమవారం ఉ.11 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో తాను కిరాయికి ఉంటున్న ఇంట్లో రేకుల షెడ్డుకు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకుంది. తన కూతురు మౌనిక మృతి పట్ల అల్లుడు సురేష్‌పై అనుమానం ఉందని మౌనిక తండ్రి తుపాకుల విఠల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## గురుకులాలలో సీట్లు సాధించిన చతుర్వేద టాలెంట్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో ఉన్న చతుర్వేద టాలెంట్ స్కూల్ విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు జంగం శంకర్ తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి ఉత్తమమైన విద్యా బోధనలు చేస్తూ, విద్యార్థులను ప్రాథమిక దశలోనే ఉన్నత చదువుల వైపు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మెరుగైన విద్యతో పాటు ఆట పాటలు, చక్కని నైపుణ్యం గల విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇందుకుగాను ప్రతిభావంతులైన విద్యార్థులు గురుకులాలలో జిల్లా స్థాయిలో నెంబర్ వన్ ర్యాంకులు వచ్చాయన్నారు. చతుర్వేద స్కూల్ విద్యార్థులు కే అశ్విత (శేరిపల్లిబంధారం), బి.రేఖ (ఎన్సాన్పల్లి), శ్రీవిద్య (శేరిపల్లిబందారం), జి వైష్ణవి (ఎన్సాన్పల్లి ) , వేదశ్రీ (ఎన్సాన్పల్లి), జి శ్రావణి (సికింద్రాబాద్), ఈ రాహుల్ (అల్వాల్), బి రోహిత్ (అల్వాల్), శ్రీ హర్షిత్ (అల్వాల్), భవిష్ ( లింగరాజుపల్లి)లు గురుకులాల్లో సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు జంగం శంకర్ తెలిపారు.

## జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని సిద్దిపేట జిల్లా బీసీ సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం నిర్వహించడానికి బడ్జెట్ లేదని కలెక్టర్ మను చౌదరి తెలపడంతో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. కాని బీసీ మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపడంలో కనీస భాగస్వాములు కావడం లేదన్నారు. ఈ విషయంలో మంత్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి సామాజిక ఉద్యమంలా మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన శ్రీహరి యాదవ్, లక్కరసు ప్రభాకర్ వర్మ, కర్ణకంటి నవీన్ గౌడ్, మామిండ్ల ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కాలానుగుణంగా విద్యా విధానాలు మారాలి

నవతెలంగాణ-జగదేవపూర్



కాలానుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా మాస్టర్ మైండ్ పాఠశాల పనిచేస్తుందని పాఠశాల చైర్మెన్ ట్రస్మా రాష్ట్ర ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇండస్ సాఫ్ట్ వేర్ ఏఐ పై ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐ ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఆరవ తరగతి నుండి విద్యార్థులకు ఐఐటీ, జి ఈ ఈ మైన్స్, నీట్ కోర్సులతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. పై కోర్సులతో వారికి ఇంటర్ తరువాత రాయబోయే పరీక్ష లకు సులభతరం అవుతుందన్నారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. జగదేవపూర్‌లో మాస్టర్ మైండ్ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి ఏఐ విద్యా అధునాతన విధానం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిన్పూర్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**నవతెలంగాణ-పుల్కల్**

మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గా రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం నిరుపేదలకు కళ్ళల్లో ఆనందం నింపిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, పౌర సరాపరాల శాఖ మంత్రికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జావిద్, తదితరులు పాల్గొన్నారు

## 9న వాల్మీకి విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి

**-ముదిరాజ్ రాష్ట్ర సంక్షేమ కమిటీ కన్వీనర్ నారాయణ ముదిరాజ్**

**నవతెలంగాణ-జోగిపేట**

రేగోడు మండలం ఆర్. ఇటిక్యాల గ్రామంలో ఈనెల 9న జరిగే నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ కమిటీ కన్వీనర్ బానిస నారాయణ ముదిరాజ్ సోమవారం తెలిపారు. ఆయన జోగిపేటలో నవతెలంగాణతో మాట్లాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు నీలం మధు ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ కమిటీ అధ్యక్షులు అల్లాదుర్గం సురేష్ తదితరులు హాజరవుతున్నారని అన్నారు. ముదిరాజ్ కుల బాంధవులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డాన్ బాస్కోలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేటలోని సెయింట్ డాన్ బాస్కో ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డీబీహెచ్ఎస్ పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాదర్ ఫోర్లన్స్, ప్రిన్సిపాల్ పాదర్ రూఫస్ హజరై విద్యార్థులకు పట్టాలు అందించి సత్కరించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు , క్రమ శిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ చిన్నారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఫాదర్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల, బీనా, ప్రభిత, హారికతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి

**-పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**



**నవతెలంగాణ-రామచంద్రాపురం:**

పటాన్చెరు నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఆదర్శ్ రెడ్డిని నియమించినందుకు సోమవారం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్లు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరు గోపాల్ ముదిరాజ్, ప్రమోద్ రెడ్డి, బిజిలి రాజు, జగదీశ్వర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ యూనిస్, మాజీ ఎంపిటిసి అనిల్ , బిఆర్ఎస్ నాయకులు గోపి, జనార్ధన్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు ఆదర్శ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

**నవతెలంగాణ-అమీన్‌పూర్**

అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ పక్కన ఉన్నటువంటి క్వారీ గుంతలో పడి చనిపోయి ఉన్న గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైనట్లు అమీన్ పూర్ సీఐ నరేష్ తెలిపారు. యువకుడి వయస్సు సుమారుగా 22 నుంచి 27 ఏండ్లు ఉంటుందని, మృతదేహం ఎడమ చాతిపై యాదమ్మ అనే గుర్తు ఉందన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.



# రాజ్యాంగం పట్ల అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**-రేజింతల్‌లో నిరసన ర్యాలీ**

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**



ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో రాజ్యాంగం పట్ల అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డప్పు చప్పులతో రాజ్యాంగ పట్ల ప్రజల అవగాహన చైతన్యం తెచ్చేందుకు కాంగ్రెస్ శ్రేణులు యువకులు కార్యకర్తలతో నిరసన ర్యాలీ, పాదయాత్ర చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సన్నాహక సభలో " జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్" గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మెటల్ కుంట తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌పై అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూ న్నామన్నారు. రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రజలకు వివరించారు. రాజ్యాంగం విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సామేల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగ్వార్ జీవన్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జోగినాథ రథం ఊరేగింపు

**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**నవతెలంగాణ-జోగిపేట**



జోగినాథ రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన 50 ఫీట్ల పంచలోహ రథాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఐదు అంతస్తుల రథంలో నందీశ్వరుడు, గణపతి, శివలింగం, దుర్గామాత, జోగినాథ స్వామి దివ్యమూర్తులను ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా జోగినాథ ఆలయం వద్ద ఉన్న రథాన్ని స్థానిక గౌని చౌరస్తాకు తీసుకువెళ్లి సాంప్రదాయాల ప్రకారం శ్రీ జోగినాథ రథోత్సవ కమిటీ అధ్యక్షులు డాకూరి శివశంకర్, కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రథాన్ని ముందుకు సాగింది. రథోత్సవం సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పోలీసులు ఊరేగింపు సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సేవా భారతి ఫౌండేషన్‌కు 50 కేజీల బియ్యం పంపిణీ

**నవతెలంగాణ-జోగిపేట**

సేవా భారతి ఫౌండే షన్ శంషాబాద్ ఆధ్వర్యం లో కొనసా గుతున్న వృద్ధాశ్రమానికి రాష్ట్ర జేడ్పీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్ 50 కేజీల బియ్యానికి సంబం ధించిన రశీదును అందజేశారు. సోమవారం ఆందోల్ మండల పరిధిలోని అక్సాన్పల్లి గ్రామానికి వచ్చిన ఫౌండేషన్ నిర్వాహకులు ఎం. జమ్ములమ్మ, పి.చంద్రయ్య, పి.రాధాలు రాష్ట్ర మాజీ చైర్మెన్ రమేష్‌కు వృద్ధాశ్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధాశ్రమాన్ని చక్కగా నడిపించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో కూడా తాను సహాయ సహకారాలు అందిస్తానని ఫౌండేషన్ నిర్వాహకులకు సూచించారు. మాజీ చైర్మెన్ సాయం చేయడం పట్ల ఫౌండేషన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-తాజా మాజీ సర్పంచ్ అర్షద్ పటేల్**

**నవతెలంగాణ- జహీరాబాద్**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని మాడిగి గ్రామ తాజా మాజీ సర్పంచ్, మండల మాజీ కాప్షన్ సభ్యులు హర్షద్ పటేల్ అన్నారు. సోమవారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.15 లక్షలతో మంజూరైన నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో రోడ్లు కనీస సౌకర్యాలు కలిగినాయి అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే నని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అతిక్ అహ్మద్, రంగారెడ్డి , జావీద్ అలీ, మైపాల్ యాదవ్, ఫరీద్ షా, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు

**నవతెలంగాణ-కొండాపూర్ :** మండలంలోని రేషన్ డీలర్ల యూనియన్ ఆధ్వ ర్యంలో సోమవారం నూతన తహసీల్దార్ అశోక్‌ను మర్యా దపూర్వకంగా కలిసి, శాలువా తో సన్మానించారు. ఈ సంద ర్భంగా ప్రజలకు అందించే రేషన్ సరుకుల గురించి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మంలో జాగ్రత్తలు, సమయం పాటించాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపతాసిల్దార్ మర్రి ప్రదీప్, మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

